కరీంనగర్ వార్త

సోమవారం 21, నవంబర్ 2022 | 16 పేజీలు

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



16లో...

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి ఎంతో కృషి చేస్తూ, రైతాంగంలో ముఖ్య భాగమైన పశువైద్య, పశుసంవర్ధక శాఖను నిర్లక్ష్యం చేయడంతో సంవత్సరాలుగా పశువైద్యులు, సబార్డినేట్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో మూగ జీవాలకు వైద్యం అందక మృతి చెందడంతో పాటు, ఉన్న ఉద్యోగులకు పని భారం ఎక్కువై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- అదనపు పనిభారంతో ఉద్యోగులు తీవ్ర అవస్థలు
- ఉద్యోగుల కొరతతో అనేక ఇబ్బందులు
- అనేక కేంద్రాలలో వైద్యులు లేని వైనం
- లంపీ స్కిన్ వ్యాధితో రైతులకు భయం భయం
- ఇంఛార్జిలతోనే కాలం గడుతున్న పశువైద్య శాఖ
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు

# పశువైద్య శాఖలో పనిభారం



2లో..

# కంటికి వెలుగొచ్చేనా..?





కోనరావుపేట, ప్రభాతవార్త: కంటిచూపు మందగించిన బాధితులకు తెలంగాణ సర్కారు మెరుగైనా వైద్య సేవలందించేందుకు కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిరుపేదలకు కంటిచూపు తిరిగి తీసుకవచ్చేందుకు క్యాంపులు నిర్వహించి, పరీక్షలు చేసి, అసరమైనా వాళ్లకు కళ్ల అద్దాలు ఉచితంగా అందజేయడంతో పాటు పూర్తిగా చూపుమందగించిన వారికి శస్త్ర చికిత్సలు చేయించేందుకు చర్యలు తీసుకుంది. మొదటి విడుతలో ఆశించినంతగా బాధితులకు సేలవందించకుండానే కార్యక్రమాన్ని సర్కారు ముగించింది. తిరిగి ఈకార్యక్రమానికి ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చేలా సన్నహాలు చేస్తుంది. 2018 ఆగష్టు లో తెలంగాణ సర్కారు తొలిసారి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించింది. పల్లె, పట్టణాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించడంతో పరీక్షలు చేయించుకునేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

- పల్లెలో రెండవ విడత కంటి వెలుగుకు సన్నాహాలు
- గతంలో పరీక్షలతోనే సరిపెట్టిన పథకం
- ఈ సారైనా శస్త్ర చికిత్సలు జరిగేనా
- ఎదురుచూస్తున్న బాధితులు

2లో..

# కబ్జా కోరల్లో కల్వర్టు



2లో..

- కల్వర్టును మూసివేసి మోరిగా మార్చింది ఎవరు...?
- కోటి రూపాయలతో కల్వర్టు బ్రిడ్జిల నిర్మాణం

సిరిసిల్ల, ప్రభాతవార్త : సిరిసిల్ల పట్టణానికి అభివృద్ధి కోసం మంత్రి కేటిఆర్ కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. కొందరు చేసే తప్పిదాల వల్ల ప్రజలు ఇంకా ముంపుకు గురవుతూనే ఉన్నారు. దాంతో మంత్రికి చెడ్డపేరు వస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మురుగు, వర్షం నీరు పారుదల వ్యవస్థ పూర్తి స్థాయిలో లేక కొన్ని సంవత్సరాలుగా నిర్వాహణ సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ప్రభుత్వం బాలల హక్కుల సంరక్షణకై ఎంతో కృషి



16లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం బాలల హక్కుల పరిరక్షణకై ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.

- బాలల హక్కుల భంగం కలిగించిన వారిపై చర్యలు
- బాలల హక్కులకు భంగం కలిగితే 1098 కు ఫోన్ చేయాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

# పశువైద్య శాఖలో పని భారం

మొదటి పేజీ తరువాయి...

జగిత్యాల జిల్లాలో 18 మండలాలు ఉండగా, జగిత్యాల, మెట్‌పల్లి , కొరుట్ల డివిజన్ కేంద్రాలు గా ఉన్నాయి. కాగా జిల్లాలో తెల్ల పశువులు ఎద్దు, అవులు 36,782, నల్ల గేదె జాతి పశువులు 1,02439, గొర్రెజాతి 6,10985, మేకలు 97, 033 కాగా మొత్త 8,47,239 మూగ జీవాలకు పశు వైద్యం అందివాల్సి ఉంటుంది. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, మెట్‌పల్లి ప్రధాన పశు వైద్యశాలలు రెండు ఉండగా అందులో లో అసిస్టెంట్ డైరెక్టర్, వెటర్నరి అసిస్టెంట్, అఫిస్ సబార్డినేట్ పోస్టలతో పశువైద్య సేవలు అందుతాయి. కాగా 18 మండల కేంద్రాలలో 31 ప్రాథమిక పశువైద్య కేంద్రాలు ఉన్నాయి. కాగా జిల్లాలో మేడిపల్లి, వెనుగుమట్ల,సారంగాపూర్, బుగ్గారం, తుంగూర్, భీర్‌పూర్,మల్యాల, అత్మకూర్, గోదుర్ ప్రాథమిక పశు వైద్య కేంద్రాలలో పూర్తిస్థాయిలో వెటర్నరి అసిస్టెంట్ జర్జన్స్ లేరు. దీంతో అయా ప్రాంతాలలో మూగ జీవాలకు అత్యవ సరవైద్యం అవసరం కాగా ఇంచార్జిలుగా వ్యవహరిస్తున్న పశువైద్యులు ఇతర దూర ప్రాంతాలలో ఉండడం వలన సకాలంలో వైద్య సేవలు అందక మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అందులో వెటర్నరి అసిస్టెంట్ సర్జన్, వెటర్నరి అసిస్టెంట్, అఫీస్ సబార్డినేట్ పోస్టులతో వైద్యం అందుతుంది. కాగా ఈ ప్రాథమిక పశువైద్య కేంద్రాలలో అఫీస్ సబార్డినేట్ ఉద్యోగాలు ఎళ్ల తరబడి కాలీగా ఉన్నాయి. జిల్లాలో గ్రామీణ పశువైద్య ఉప కేంద్రాలు 63 ఉండగా అందులో లైవ్ స్టాక్ అసిస్టెంట్, అఫిస్ సబార్డినేట్, జూనియర్ వెటర్నరి అఫిసర్, అఫిస్ సబార్డినేట్, వెటర్నిరి లైవ్ స్టాక్ అఫీసర్, అఫీస్ సబార్డినేట్ పోస్టులతో గ్రామీణ ప్రాంతాలలోని మూగ జీవాలకు పశు వైద్యసేవలు అందుతాయి, కాని కొన్ని సంవత్సరాల తరబడి అఫీస్ సబార్డినేట్ పోస్టులు కాలీలుగా ఉన్నాయి. దీంతో పశు వైద్య, పశు సంవర్ధక శాఖలో పని చేస్తున్న ఉద్యోగులతోనే అఫీస్ సబార్డినేట్ చేసి పనులన్ని అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులపై పడుతున్నాయి. అంతేకాకుండా గొర్రెలకు అందించే నట్టల నివారణ మందులు,గాలి కుంటు నివారణ టీకాలు,గొర్రెలకు మూతి పుండ్ల రోగాల టీకాలు, పూర్రు రోగం టీకాలు, అమ్మ తల్లి టీకాలు, జబ్బువాపు టీకాలు, గొంతు వాపు టీకాలు, టీకాల దంపింగ్, గ్రామాలలో చాటింగ్, మందులు చేరవేయుట తదితర కార్యక్రమాలను ప్రతి సంవత్సరం సీజన్‌ల వారిగా మూగ జీవాలకు వ్యాదులు సోకకుండా నివారణ చర్యలు చేపట్ట డానికి అఫీస్ సబార్డినేట్ ఉద్యోగస్తులు మాత్రమే కార్యకలపాలు నిర్వహిస్తారు. కాని అఫీస్ సబార్డినేట్ పోస్టులు కాలీలుగా ఉండడంతో లైవ్ స్టాక్ అసిస్టెంట్, జూనియర్ వెటర్నరి అఫీసర్, వెటర్నరి లైవ్ స్టాక్ అఫీసర్‌లు పనులు చేస్తున్నారు. దీంతో వారిపై అధిక పనిభారం పడడంతో మనోవేదన చెంది ఇబ్బందులకు గురవుతున్నారు. లంపీ స్కిన్ వ్యాది మూగ జీవాలకు ఎక్కువ రావడంతో దాన్ని మొదట గుర్తించినే మూగ జీవాలు బ్రతికే అవకాశాలు ఉన్నాయి. పశుతకు పరీక్షలు చేయాడానికి పశు వైద్య సిబ్బంది లేక పోవడంతో ప్రయివేదు ఉద్యోగులతో రైతులు పశువుకులు వైద్యం చెయించుకుంటున్నారు. దీంతో అర్థికంగా వారు తీవ్రంగా నష్ట పోతున్నామని అవేదని వ్యక్తం చేస్తున్నారు. కాగా 317 జిఒ ప్రకారంగా జోనల్ పదిలీలు జరుగడంతో కొందరు యుద్ధ ప్రాతి పతికనబదిలీలు కావడంతో పశువైద్య ఉప కేంద్రాలలో పూర్తి స్థాయి ఉద్యోగులు లేక మూత పడడానికి సిద్ధం కాగా ఇంచార్జిలను నియమించి పశువైద్య చికిత్సలు అందజేస్తున్నారు. ఇందులో బాగంగా ఇంచార్జిలు వ్యవహరిస్తున్న కేంద్రాలు వెల్కటూర్ మండలంలోని పైడిపల్ల, ఎండపల్లి, కప్పారావుపేట్, గొల్లపల్లి మండలంలో మల్లన్న పేట, ఇబ్రహింపట్నం మండలంలో వర్షకొండ, జగిత్యాల రూరల్ మండలంలో తక్కళ్లపల్లి, ధర్మపురి మండలంలో నేరెల్ల తదితర కేంద్రాలు ఉన్నాయి. కాగా జిల్లాలో అఫీస్ సబార్డినేట్ ఉద్యోగాలు కాలీలుగా ఉండడంతో పాటు, అనేక పశు వైద్య కేంద్రాలలో ఇంచార్జిలు వ్యవహరించడంతో మూగ జీవాలకు అత్యవసర పశువైద్యం అందక మృత్యువాత పడుతున్నట్లు పలువురు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం తక్షణమే స్పందించి పశువైద్య శాఖలో పూర్తి స్థాయి ఉద్యోగాలు భర్తి చేసి మూగజీవాలను అదుకోని, రైతులు అర్థికంగా నష్టపోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

# కబ్జా కోరల్లో కల్వర్టు



మొదటి పేజీ తరువాయి...

పట్టణానికి శాశ్వతంగా మురుగునీరు అలాగే వర్షం నీరు పారుదల వ్యవస్థ నిర్మించడంలో సిరిసిల్ల పురపాలకులు, అధికారులు విఫలమయ్యారు. వర్షాకాలం వచ్చిందంటే లోతట్టు ప్రజలు ముంపుకు గురవుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ కోసం ప్రజాధనం లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. అయినా వర్షాకాలంలో వరదలకు అనుగుణంగా నిర్మించడం లేదని విమర్శ ఉంది. లోతట్టు ప్రజలకు ఎప్పుడు వర్షాలు వచ్చినా వరదల కష్టాలు తప్పడం లేదు. దీంతో లక్షల రూపాయల విలువైన గృహోపకరణాలు, వాహనాలు వరదల తాకిడితో నష్టపోతున్నారు. పట్టణంలోని మురుగు, వర్షం నీరు లోతట్టు ప్రాంతాల మీదుగా ప్రవహిస్తూ తామరకుంట్ల చెరువులో కలవాల్సి ఉంది. అక్కడ నుండి మోటార్లతో మిడ్ మానేరులోకి ఎత్తిపోస్తున్నారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే నీటి ప్రవాహం వెంకంపేట, సర్దార్ నగర్, అశోక్ నగర్ మీదుగా పాత బస్టాండ్ నుండి పారుతుంది. పాత బస్టాండ్ నుండి కొత్త చెరువు వరకు 5 కల్వర్టులు గతంలో ఉండేవి. ఈ కాల్వల ద్వారా తామరకుంట చెరువులోకి వెళ్లాల్సి ఉండేది. ప్రస్తుతం ఈ కాల్వల కల్వర్టులు కబ్జాలకు గురై కుచించుకుపోయి మోరీలుగా మారాయి. వరదల నుండి వచ్చే నీరు వెళ్లే కల్వర్టులు మోరీలుగా మారితే వర్షం నీరు ఇండ్లలోకి వచ్చి చేరుతుంది. సిరిసిల్లలో ఆ శాఖ అధికారులు పర్యవేక్షించాల్సిన వారు ఇవాళ నుండి రేపు వెళ్తాము...మాకెందుకులే...! అనుకుంటున్నారా...! ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు అలా చేస్తున్నారా...! ఎప్పటికీ ఇక్కడే ఉండే ప్రజలు వరదలు వచ్చినప్పుడు బిక్కుబిక్కుమంటూ అవస్థలు పడుతున్నారు. పర్యవేక్షణ లోపం...: పట్టణంలోని పలు ఆవాస ప్రాంతాలు ఎత్తు వంపులుగా ఉండడంతో పట్టణంలోని ప్రధాన ప్రాంతాల నీరు ఒకే ప్రాంతం నుంచి పారాల్సిన దుస్థితి నెలకొంది. పట్టణంలోని మురుగు, వరద నీరు కొత్త చెరువులో కలవడంతో ఫ్లోయింగ్ ఎక్కువైన వర్షం నీరు చెరువు కట్ట కింద ఉన కల్వర్టుల ద్వారా లోతట్టు ప్రాంతం నుండి తామరకుంట చెరువులో కలవాల్సి ఉంది. నూతనంగా కొత్త చెరువు కట్ట కింద ఉన్న కల్వర్టుల బ్రిడ్జిలను సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించారు. కల్వర్టులాగానే ఉంది. మరో వక్క మూసివేసి మోరీని చేశారు. కల్వర్టు నుంచి వచ్చే నీరును దారి మళ్లింపు ఎవరు చేశారు... దీంతో లబ్ధి పొందిందెవరు...! లాభం చేకూరేది ఎవరికి...? కోట్ల రూపాయలు ఖర్చు చేసి కల్వర్టును మోరిగా మార్చారు. దానిపైన సేఫ్టీ వాల్ కూడా కాంట్రాక్టర్ నిర్మించలేదు. సిరిసిల్ల కరీంనగర్ రహదారి ఆనుకొని ఉన్న భూములకు భారీ విలువ వచ్చింది. 35 వేలకు గజం నడుస్తున్నట్లు సమాచారం. కోట్ల విలువ చేసే భూములను కాపాడేందుకు ఎవరు సహాయం చేసినట్టు... కల్వర్టును మోరి చేసేందుకు అధికారుల హస్తము ఉందా..? ప్రజాప్రతినిధుల దీవెనలు ఉన్నాయా తెలియాల్సి ఉంది...! రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు మరియు మున్సిపల్‌శాఖ అధికారులు స్పందించి కాల్వకు సర్వే నిర్వహించి నీరు సాఫీగా పారేలా చేపట్టాల్సి ఉంది. అప్పటి అధికారులు చెరువును ఏర్పాటు చేసినప్పటి నుండి దశాబ్దాలుగా ఉన్న చెరువు కింద వరద నీటి కాల్వల కల్వర్టు కబ్జాకు గురవుతున్నాయి. కాల్వ నిర్వహణ పరిరక్షణపై నిర్లక్ష్యం నీటిపారుదల శాఖ అధికారులకు ఇబ్బందిగా పరిణమిస్తుంది.

# కంటికి వెలుగొచ్చేనా..?

మొదటి పేజీ తరువాయి...

చూపు లోపం ఉన్న వారికి అక్కడే కళ్లఅద్దాలను అందజేశారు. శస్త్ర చికిత్సలు అవసరమున్న వారికి చేయిస్తామని చెప్పి, బాధితులకు ఆపరేషన్లు చేయించే దిశగా చర్యలు తీసుకోలేదని అప్పట్లో విమర్శలు వెలువెత్తాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు కంటికి సంబంధించిన పరికరాలు, మందులు, కళ్ల అద్దాలు లాంటివి పంపిణీ చేయలేదు. కోనరావుపేట మండలంలో 28 గ్రామాలుండగా, గతంలో 41వేల జనభా ఉండగా,అ ందులో 23 వేల మందికి కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. మండలంలో 150 రోజులు ఆయా గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి, పరీక్షలు చేసినప్పటికి, కొందరికి కళ్ల అద్దాలు ఇవ్వలేదు. అందులో మండలవ్యాప్తంగా 475 మందికి కళ్ల అద్దాలు ఇవ్వాల్సి ఉండగా, ఆపరేషన్ అవసరమున్న వారు 900 మంది ఉండగా, వారికి ఇప్పటి వరకు ఎలాంటి వైద్య సేవలందలేదు. దీంతో మండలంలో మొదటి కంటి వెలుగు కార్యక్రమం కాస్త కంటి తుడుపుగానే సాగింది. వచ్చే యేడాది జనవరి 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తమనే సరికి పెదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఉచిత పరీక్షలతో పాటు కంటి అద్దాలు పంపిణీ చేయడంతో అర్థికంగా ఎంతో భరోసా కలుగుతుందని ఎదురుచూస్తున్నారు. అదేవిధంగా గతంలో ఆపరేషన్ అవసరమున్న వారికి హైదరాబాద్, వరంగల్ ప్రాంతాలకు తీసుకవెళ్లిందుకు వీలుకాకపోవడంతో జిల్లా కేంద్రంలోనే ఎల్వీప్రసాద్ ఆస్పత్రి అందుబాటులో ఉండడంతో, ఇక్కడే ఆపరేషన్లు ప్రక్రియ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇసారైనా కంటి వెలుగు కార్యక్రమం పేదల కళ్లకు వెలుగు నిస్తుందా అనే అనుమానాలు స్థానికుల్లో కలుగుతుంది. దానిని పూర్తిగా తీసివేసేలా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

### పక్కాగా నిర్వహించేందుకు సన్నహాలు..: సుమన్‌మోహన్‌రావు, జిల్లా వైద్యధికారి

రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో నిర్వహించేందుకు పక్కాగా సన్నహాలు చేస్తున్నాం. ప్రభుత్వం ఆదేశాల మేరకు క్యాంపులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రభుత్వ ఆదేశాలు రావడంతోనే కార్యక్రమం పక్కాగా అమలు అయ్యేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం.

# ఘనంగా మున్నూరుకాపు కార్తీక మాస వన భోజన మహోత్సవం

## ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

వరంగల్‌తూర్పు నియోజకవర్గ మున్నూరు కాపుల ఆధ్వర్యంలో దూపకుంట రోడ్ పరిధిలోని మామిడితోట వనంలో కార్తీక మాస వనభోజన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వన భోజన మహోత్సవానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు వారి కుమారులు లోకేష్ పటేల్, మన్‌ప్రీత్ పటేల్ హాజరయ్యారు. ఈ వేడుకలో ప్రముఖ గాయని మధుప్రియ పటేల్, మామిడి మౌనిక పటేల్ , రేలారే రేలా ఫేమ్ సింగర్ గంగాదేవి పటేల్ తమ పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మున్నూరు కాపు సంఘం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గజమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ మున్నూరుకాపులు వ్యవసాయాన్నే ఆధారంగా జీవించే రైతు బిడ్డలని అన్ని రంగాల్లో మున్నూరు కాపులు నేడు రాణిస్తున్నారని, ఈ మధ్య తరగతి జీవితంలో పనుల్లో మనమంతా బిజీ బిజీగా గడుపుతున్నామని ప్రశాంతతను, ఆహ్లాదతను సత్సంబంధాలను, మనిషికి మనిషికి మధ్య ఆప్యాయత, అనురాగాలను ఈ వన భోజనాలు అందిస్తాయన్నారు. ముఖ్యంగా మున్నూరుకాపు భవన్ ఏర్పాటుకు తాను తప్పకుండా కృషి చేస్తానన్నారు. అన్ని కులాల ప్రజలు ఆర్థిక పరిపుష్టి, అభివృద్ధి చెందాలన్నదే తన ఉద్దేశ్యమని, అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా తాను పనిచేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మునూనరుకాపు సంఘం ప్రతినిధులు, కార్పోరేటర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# భక్తిశ్రద్ధలతో శివుడికి 108 బిందెలతో జలాభిషేకం

గార్ల, నవంబర్20 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బ్రహ్మసూత్రం ఉన్న శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు నగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ శివుడికి భక్తిశ్రద్ధలతో భక్తులతో 108 జలబిందెలతో అభిషేకం నిర్వహించారు. కార్తిక మాసోత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయంలో తెల్లవారు జామునుండియే గోత్రనామార్చన, స్వామివారికి, అమ్మవారలకు, దేవతామూర్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోత్సరణాలతో భక్తులతో ఆలయ ఆవరణంలోని కోనేటిలో 108బిందెలతో గంగా జలాన్ని తెప్పించి శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి, అమ్మవారలకు, ఆలయంలోని అన్ని దేవతామూర్తులకు జలాభిషేకం నిర్వహించారు. అనంతరం పూలమాలలతో ఘనంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోగ, భాధపీడల నుండి రక్షించి కుటుంబాలను ఆరోగ్యంగా, సంతోషంగా ఉండేలా కనుచూపు మేరలో భక్తులను కాపాడాలని భక్తులు ఈసందర్భంగా కోరుకొని తీర్థప్రసాదాలు తీసుకొని దేవుడికృపకు ప్రాప్తులైనారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం నిరంతరం కృషి చేస్తాం

**- శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**

ముత్తారం, ప్రభాతవార్త.



విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం నిరంతరం కృషి చేస్తామని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. ఆదివారం ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో మన ఊరు మన కోచింగ్ సెంటర్ ద్వారా ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు షీటర్ట్స్, షూలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువతీ, యువకులను ప్రోత్స హించడమే శ్రీపాద ట్రస్ట్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. దీన్ని గ్రామీణ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు కోల విజయ్ కుమార్ గౌడ్, దాసరి చంద్రమౌళి గౌడ్, గాదం శ్రీనివాస్, సత్యనారాయణ రావు, ఇనుముల ప్రదీప్ కుమార్, తాళ్లపల్లి విష్ణు గౌడ్, బర్ల శ్రీనివాస్, ఎడవేన సంపత్, అల్లం కుమార స్వామి, లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.

## ఉపాధి కల్పన పథకంపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు నవంబర్ 22న ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఎస్.మధుసూదన చారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా లాభాలు, దరఖాస్తు విధానం, ఇది వరకు ప్రారంభించి వ్యాపార వివరాలు వివరించేందుకు యువతకు అవగాహన కల్పించేందుకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈ నెల 22న ఉదయం 11గంటలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నమని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విజయవంతంగా 25వ సారి రక్తదానం చేసిన ట్రాఫిక్ ఎస్ఐ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 32వ డివిజన్ కార్పొరేటర్ అంత శివ కుమార్ తన కుమారుని జన్మదిన సందర్భంగా గోదావరి ఖనిలో చేపట్టిన రక్తదాన శిబిరంలో రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు రక్తదానం చేశారు. కాగా 25వ సారి రక్తదానం చేసినందుకు ఆయనను పలువురు అభి నందించారు. 33 సంవత్సరాల పోలీస్ డిపార్ట్‌మెంట్ సర్వీస్ కంప్లీట్ అయిన సందర్భంగా తాను డిపార్ట్మెంట్ కు వచ్చిన నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం రక్తదానం చేస్తూ వస్తున్నానని తెలిపారు.

## బాధితులను పరామర్శించిన శ్రీను బాబు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు, అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదివారం బాధితులను పరామర్శించారు. ఓడేడుకు చెందిన అనారోగ్యంతో బాధ పడుతున్న దాసరి లక్ష్మి, విక్కినేని సంతోష్ రావు, అల్లరి ఆగమ్మ, అక్కపాక సారక్క, రత్న కవిత, మోరే భావనిలను ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అడవీ శ్రీరాంపూర్ పంచాయతీ పరిధి అమర బాధ గ్రామానికి చెందిన భువనగిరి రాజేశం కుమారుడు ఇటీవల కరెంట్ షాక్‌కు గురై మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి సంతాపం ప్రకటించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు కోల విజయ్ కుమార్ గౌడ్, దాసరి చంద్రమౌళి గౌడ్, సత్యనారాయణ రావు, ఇనుముల ప్రదీప్ కుమార్, బర్ల శ్రీనివాస్, తాళ్లపల్లి విష్ణు గౌడ్, లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## మండల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**- ఓడేడు మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీనుబాబు ప్రత్యేక పూజలు**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు వేడుకున్నారు. ఆదివారం ఓడేడు గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి స్వామివారి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడి పంటలు సమృద్ధిగా పండి రైతులు, ప్రజలు ఆనందంగా జీవించాలని వేడుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు కోల విజయ్ కుమార్ గౌడ్, దాసరి చంద్రమౌళి గౌడ్, గాదం శ్రీనివాస్, బర్ల శ్రీనివాస్,తాళ్లపల్లి విష్ణు గౌడ్, సత్యనారాయణ రావు, ఇనుముల ప్రదీప్ కుమార్, లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.

## ఇసుక లారీ ఢీకొని గేదె, మేకకు తీవ్ర గాయాలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ సమీపంలో లారీ ఢీకొని గేదె, మేకకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటనలో గేదె వెనుక రెండు కాళ్లు నుజ్జునుజ్జు అవ్వగా, మేకకు తీవ్ర గాయాలు అయ్యాయి. డ్రైవర్ లారీని అజాగ్రత్తగా, అతి వేగంగా నడపటం వల్లనే ఈ ఘటన జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. లారీ డ్రైవర్లు, క్లీనర్లతో లారీలను నడిపించడం వల్లనే ఈ ఘటన జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గేదెకు, మేకకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని పశువుల యాజమానులు కోరారు.

## పెద్దపల్లి డివిజన్ తపాల శాఖకు అవార్డుల పంట

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి డివిజన్ తపాల శాఖ మూడు విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. తెలంగాణ సర్కిల్ పరిధిలోనే ప్రమాద బీమా పథకంలో మొదటి స్థానం, సుకన్య సమృద్ధి ఖాతాలు తెరవడంలో, గ్రామీణ తపాలా భీమా పథకం చేయించడంలో, ఐపిపిఎస్ పేమెంట్స్‌లో, పోస్టల్ ఖాతాలు, ఐపిపిబి ఖాతాలు తెరిపించడంలో మూడవ స్థానంలో నిలిచింది. తెలంగాణ సర్కిల్‌లో తొలిసారిగా మూడు అవార్డులను పెద్దపల్లి డివిజన్ దక్కించుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ పోస్ట్‌మాస్టర్ జనరల్ పివిఎస్ రెడ్డి చేతుల మీదుగా పెద్దపల్లి డివిజన్ ఎఎస్పీతోపాటు ఇతర అధికారులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి పోస్టల్ ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలోనే ఉత్తమ అవార్డులు రావడం సంతోషంగా ఉందని, సహకరించిన అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు.

# ఫీజు రాయితీ తక్కువ, ఖర్చు ఏమో ఎక్కువ

సిరిసిల్ల, ప్రభాతవార్త :



పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు రాయితీ పథకం అధ్వాన్నంగా మారింది. ఈ సదుపాయం విద్యార్థులు పొందాలంటే అంతకంటే ఎక్కువగా డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో మొత్తం ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 48 వేల దాకా విద్యార్థులు ఉంటే వీరిలో పదవ తరగతి విద్యార్థులు సుమారు 5160 ఉన్నారు. వీరికి పరీక్షల ఫీజుగా రూ.125 నిర్ణయించారు. దీనిని విద్యార్థులు సకాలంలో చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.24 వేలలోపు ఆదాయం ఉన్నట్లు మండల తహసీల్దార్ ఆఫీసు నుండి ధ్రువపత్రాలు తీసుకొస్తే రాయితీ వస్తుంది. ఈ నెల 24 వరకు గడువు విధిస్తూ పదవ తరగతి విద్యార్థులంతా వీలైనంత తొందరగా ఫీజు చెల్లించాలని అధికారులు ఆదేశించారు. ఫీజు రాయితీ పొందాలంటే అంతకంటే ఎక్కువగా ఖర్చు చేయాల్సి రావటంతో విద్యార్థులు పథకం పొందడానికి ఆసక్తి చూపలేకపోతున్నారు. సిరిసిల్ల పట్టణంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువుతున్నారు. ఫీజు రాయితీ పొందాలంటే కుటుంబ సభ్యులు పనులు వదులుకొని కులం, ఆదాయ ధృవపత్రాల కోసం దరఖాస్తుతో గ్రామ రెవెన్యూ, ఆర్ఐతో ధృవీకరించుకొని అందుబాటులో ఉన్న మీసేవా కేంద్రానికి వెళ్లి దరఖాస్తులు చేసుకోవాలి. రెండు మూడు రోజుల తర్వాత మళ్లీ మీసేవా కేంద్రాల్లో పత్రాలు ప్రింట్ తీసుకోవాలి. అవి పొందడానికి రూ.120 ఖర్చు చేయాలి. రవాణా చార్జీలు రెండు రోజుల పని దినాలు పోతున్నాయి. ఎస్సీ, ఎస్టీలకు నోటరీ కోసం మరో రూ.100 అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుందని విద్యార్థులు వాపోతున్నారు. అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించే గడువు ఈ నెల 24తో ముగుస్తుంది. రూ.50 అపరాధ రుసుముతో డిసెంబర్ 5 వరకు రూ.200తో డిసెంబర్ 15 వరకు రూ.500తో డిసెంబర్ 29 వరకు చెల్లించవచ్చని అధికారులు తెలిపారు.



**ప్రభుత్వ బడులకు మినహాయింపు ఇవ్వాలి...**

ప్రభుత్వ బడిలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులందరికీ పరీక్ష ఫీజులను ప్రభుత్వం మినహాయించాలి. విద్యాశాఖ నుంచే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేది చేనేత కార్మికుల, పేద గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీ పనులు చేసుకునే పేద కుటుంబాల విద్యార్థినీ, విద్యార్థులు. వారిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మార్పులు చేయాలి అని ఎబివిపి విద్యార్థి నాయకుడు రంజిత్ అన్నారు.

# అధికారులను బెదిరించేందుకు కార్మికులపై నింద

**- నిరాధారణమైన ఆరోపణలకు కేరాఫ్ అడ్రస్ హెచ్ఎంఎస్ - సివిల్ ఉద్యోగులు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సివిల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులపై హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆరోపణలు చేయడం సిగ్గు చేటని, కార్మికునిగా ఉండి ఒక యూనియన్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి మరో కార్మికునిపై యాక్షన్ తీసుకోవాలని అధికారులను బెదిరించే విధంగా పత్రికా ప్రకటన ఇవ్వడం సిగ్గు చేటని, కార్మికులను అవమానించే విధంగా మాట్లాడుతూ ఒకరి పని, మరొకరు చేస్తున్నారని అబద్ధపు ఆరోపణలతో సివిల్ కార్మికులను కించ పరిచే విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని సివిల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు శ్రీనివాస్, లక్ష్మినారాయణ, బేరి శ్రీనివాస్, బి.రమేష్, చంద్రమౌళి, క్రిష్ణారెడ్డి, సంఘాల లక్ష్మణ్, కుమారస్వామి, సమ్మయ్య, అనిల్ రెడ్డి, శేఖర్, రాజేశ్వర్ రావులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని రోజులుగా హెచ్ఎంఎస్ నాయకులు సివిల్ అధికారులను వారి సొంత పనుల కోసం, కాంట్రాక్ట్ ఎంప్లాయీస్, కంపెనీకి సంబంధించి మెటీరియల్‌ని అడిగినప్పటికీ మెనేజ్మెంట్ నిరాకరిస్తూ మెటీరియల్ ఇవ్వడం కుదరదని చెప్పడంతో అధికారులను బెదిరింపులకు గురి చేయాలనే నెపంతో ఇలాంటి స్టేట్మెంట్ ఇచ్చారే తప్పా సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఒకరి ఉద్యోగం మరొకరు చేయడం కుదరదని, అలాంటివి జరిగితే మళ్లీ జరగకుండా చర్యలు తీసుకునే విధంగా యూనియన్లు మాట్లాడాలే గానీ, ఇలా బెదిరింపు చర్యలకు పాల్పడటం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు చేయడం వలన సింగరేణిలో హెచ్ఎంఎస్‌కు పుట్ట గతులు లేకుండా పోయిందని, జాతీయ సంఘాల ఐక్య వేదిక పోరాటంలో కూడా అన్ని జాతీయ సంఘాలు హెచ్ఎంఎస్‌ను బైకాట్ చేశాయని, ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

## కెడిసిసి బ్యాంకు మేనేజర్‌ను పరామార్శించిన జడ్పీచైర్మన్

మంథని - ప్రభాతవార్త



మంథని కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ ఆనారోగ్యంతో భాదపడుతుండటంతో ఆదివారం జడ్పీ చైర్మన్ పుట్ట మదు ఆయనను తన నివాసంలో పరామార్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని కోరాడు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్ వికె రవి, మండల టిఆర్ఎస్ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ ఉన్నారు.

## ఛలో మెట్‌పల్లి గౌడ గర్జనను విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని అన్ని గ్రామాల గీతా కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై ఈ నెల 24న మెట్‌పల్లి పట్టణంలో తలపెట్టిన గౌడ గర్జనను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర గీతా కార్మిక సేవా సమితి అధ్యక్షులు పొన్నం తిరుపతిగౌడ్ అన్నారు. పట్టణంలో గౌడ గర్జన ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీతా కార్మిక సోదరులు పడుతున్న సాధక బాధకాలపై, గీతా కార్మికుల హక్కులను ప్రభుత్వాని తెలియజేయాలనే ఉద్దేశ్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ నెల 24న మెట్‌పల్లి డిపో వద నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి గీతా కార్మికుల సమస్యలపై ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించనున్నామన్నారు. నియోజకవర్గంలోని గీతా కార్మికుల గీతా కార్మిక కుటుంబ సభ్యులంతా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మిక సేవా సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇల్లాసారం నరేష్‌గౌడ్, నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్, గుమ్మడి లక్ష్మీనర్సయ్యగౌడ్, బండి వెంకటి గౌడ్, నియోజకవర్గ కార్మిక నాయకులు చెట్టపల్లి సుఖేందర్‌గౌడ్, ముద్దం సత్యంగౌడ్, సంగం భూమాగౌడ్, సిరిపురం సంజీవ్‌గౌడ్, గీతా కార్మిక సంఘం ప్రతినిధులు, గీతా కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని ఖాదర్‌గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాదవేణి సదానందం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. చెంజెర్ల గ్రామ ప్రభుత్వ హైస్కూల్‌లో 1998-99పదవ తరగతి సంవత్సరం సదానందంతో చదువుకున్న తోటి స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.23000నగదును మృతుడు భార్యకు ఆర్థిక సహాయంగా అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు.

## నేడు మంథనిలో గోదావరి మహాహారతి

మంథని - ప్రభాతవార్త

కార్తీకమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని మంథని ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో గోదావరికి మహాహారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 108 మీటర్ల చీరను గంగమ్మతల్లికి అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి మంథని పట్టణంలోని మహిళలు తరలిరావాలని నిర్వహకులు కోరారు.

## భాదితకుటుంబాలను పరామార్శించిన శ్రీనుబాబు

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలో ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబసభ్యులను ఆదివారం శ్రీపాదట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామార్శించారు. పెంజరుకట్ట వీధిలో ఇటీవల మృతిచెందిన టక్కెగారి మోహన్ కుటుంబ సభ్యులను ఆదేవిధంగా రావులచెరువుకట్ట వీధిలోని కొల్లారం హారీష్ మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామార్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ చొప్పకట్ల హన్మంతరావు, పేరవేన లింగయ్యయాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కార్మికరత్న దామోదర్‌ను అభినందించిన పుట్ట మధు

రామగిరి, నవంబర్20, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని విధులు నిర్వహిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు జక్కుల దామోదర్‌ను జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్ ఆదివారం అభినందించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో (ఫోర్‌మేన్) విధులు నిర్వహిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు జక్కుల దామోదర్‌కు కార్మికరత్న అవార్డు (నేషనల్ అవార్డు) ఇటీవలే న్యూడిల్లీలో నిర్వహించిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్, బహుజన సాహిత్య అకాడమి ద్వారా అందుకోవడం ఆనందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్ శాలవాతో సత్కరించి అభినందించారు. తన వృత్తిలో మరింతగా కృషి చేస్తూ సంస్థ అభివృద్ధి కీలకంగా విధులు నిర్వహిస్తూనే, టీబీజీకేఎస్ గెలుపు కృషి చేయాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ3 ఏరియా టీబీజీకేఎస్ గౌతం శంకరయ్య, నా

కోరుట్ల వార్త

## మున్నూరు కాపు భవన నిర్మాణ కమిటీ ఏర్పాటు

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం భవననిర్మాణ కమిటీని ఆదివారం మంథనిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్తానిక ఎస్ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ కన్వీనర్‌గా అయిలి సత్యనారాయణపటేల్, కోకన్వీనర్‌గా బర్ల సంపత్‌పటేల్, సభ్యులుగా కర్రు శ్రీనివాస్‌పటేల్, మోత్కూరి శ్రీనివాస్ పటేల్, గౌరవ సలహాదారులుగా ఇనుముల సతీష్‌పటేల్, ఎడ్ల సదాశివ్‌పటేల్, పుట్ట ముఖేష్ పటేల్, కొత్త శ్రీనివాస్ పటేల్, సోషల్‌మీడియా కన్వీనర్లుగా బండారి సమ్మయ్యపటేల్, పార్వతి కిరణ్‌పటేల్ ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆకుల కిరణ్‌పటేల్, మండల అధ్యక్షుడు కండె రమేశ్‌పటేల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## చనిపోయిన హోంగార్డు కుటుంబానికి హోంగార్డుల ఆర్థిక సహాయం

మంథని - ప్రభాతవార్త



మంథని సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న హోంగార్డు రత్న దేవేందర్ ఇటీవల మృతిచెందగా ఆదివారం తోటి హోంగార్డులు 2007 బ్యాచ్‌కు చెందిన వారు ఉమ్మడి జిల్లా నుండి దేవేందర్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా హోంగార్డులు రూ. 21,500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డుల యూనిట్ హెడ్ ఎరుకల తిరుపతి, సుదర్శన్, హోంగార్డులు ఎడ్ల శంకర్, గంగులర రాజయ్య, సతీష్‌కుమార్, ఓడెలు, పవన్, హైదర్, నర్సయ్యతో పాటు ఆర్ఐ విష్ణు ప్రసాద్ పాల్గొన్నారు.

## విజయ ఆస్పత్రి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త



మండలంలోని అయిలాపూర్ గ్రామంలో పట్టణంలోని విజయ ఆస్పత్రి ఆధ్వర్యంలో స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ రేగొండ ప్రియాంక ఆధ్వర్యంలో స్త్రీలకు, వృద్ధులకు ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, సలహాలు అందజేశారు. అనంతరం వ్యాధుల పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిడుగు రాధసందయ్య, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో అయ్యప్ప దేవాలయంలో స్వామీ వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్,అనంతరం ఎమ్మెల్యే,చైర్‌పర్సన్ గార్లకు పురోహితులు సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఎంపిపి రాజేంద్రప్రసాద్, అయ్యప్ప మాలదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములపై గ్రామ సభలు

పాలకుర్తి, ప్రభాతవార్త.

పోడు భూముల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం వేసిన ముందడుగులో భాగంగా వాటిని క్రమబద్ధీకరించేందుకు గ్రామ సభల నిర్వహణకు ఆదేశాలు ఇచ్చింది. ఇందులో భాగంగానే మండలంలో గ్రామ సభలు చేపట్టేందుకు అధికారులు గ్రామాల వారీగా తేదీలను ఖరారు చేశారు. ఈ నెల 22న రాణాపూర్, 23న కన్నాల, 24న పుట్నూర్, 25న కుక్కలగుడూర్, 26న ఈసాలతక్కళ్లపల్లిలో గ్రామ సభలు నిర్వహించి పోడు భూముల లబ్ధిదారులను గుర్తించి జాబితాను తయారు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ లలిత పేర్కొన్నారు.

## కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు

**ఉసిరి చెట్టు కింద వనభోజనాలు**

**కార్తీకమాసం ఎంతో విశిష్టమైనది**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కార్తీకమాసం సందర్భంగా మహిళలు పురుషులు చిన్నాపెద్ద తేడా లేకుండా శివాలయంతో పాటు అనేక దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ ఉదయం,సాయంత్రం దీపాలు వెలిగిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతిరోజు కార్తీక మాసంలో బ్రహ్మ ముహూర్త కాలంలోనే నిద్రపోవాలి.తప్పనిసరిగా నదిలో లేదా బావి నీటిలో అభ్యంగన స్నానమాచరించాలి.రోజూ ఇంట్లోనే పూజ చేయాలి.ముఖ్యంగా సోమవారాల్లో శివుడిని దర్శించుకోవాలి.30 రోజుల పాటు కార్తీక పురాణం చదవాలి.లేదా విష్ణు సహస్రనామాలు పఠించాలి.రోజూ సాయంత్రం,ఉదయం ఇంటి ముందు దీపాలు వెలిగించుకోవాలి.రోజుకో పూట అన్నం,రెండు పూటల అల్పాహారం తీసుకుంటున్నారు.కార్తీక పౌర్ణమి రోజున తులసి కోట ముందు దీపమె లిగించాలి. ఆపై ఇంటిల్లా పాదిన దీపాన్ని వెలిగించాలి. ఏకాదశి,పౌర్ణమి,నాగుల చవితి,రోజున ప్రత్యేక పూజలు చేయించండి. శివాలయంలో ప్రత్యేక అర్చన,అభిషేకాలు నిర్వహించాలి.నోములు ఆచరించాలి.వన భోజనాలు చేయాలి.కార్తీక అమావాసస్య రోజున పితృదేవతలను పూజించాలి.నదుల్లో దీపాలను వదలాలి.కార్తీక మాసం చివరి రోజున ఇంటిల్లపాది దీపమెలిగించాలని,వేద పండితులు పేర్కొంటున్నారు.

# పలు రైళ్ళ హాల్టింగులు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన తాడికొండ కృష్ణ ఓదెల రైల్వే స్టేషన్‌లో పలు రైళ్ల హాల్టింగ్ కొరకు ఆదివారం కాచిగూడలో కేంద్ర పర్యాటక శాఖ సాంస్కృతి మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి వారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓదెల రైల్వే స్టేషన్‌లో కరోనా కన్నా ముందు రామగిరి, అజ్జిని, భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్, సింగరేణి, సిర్పూర్, కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఓదెల రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ ఉండేది, కరోనా సమయంలో రైళ్ళ రాకపోకలు రద్దు చేయబడ్డాయి. కరోనా తర్వాత రామగిరి, అజ్జిని రైళ్లను హాల్టింగ్ కొరకు ఫిర్యాదు చేయగా ఎలాంటి ఫలితం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధపుణ్యక్షేత్రాలైన అందులో ఒకటి శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయం ఓదెలలో ఉంది ఓదెల మండల కేంద్రం ఓదెలలో జనాభా 10,000 ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రయా ణికుల సౌకర్యం కొరకు రామ గిరి, అజ్జిని రైళ్ళతో పాటు తిరుపతి ఎక్స్‌ప్రెస్, జిటి ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్ చేసి ప్రయాణికులకు సౌకర్యం కల్పించా లని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి తాటికొండ కృష్ణ వివరించి రైళ్ల హాల్టింగ్‌కు సహకరించాలని కోరారు.

## మండలానికి గ్రంథాలయం మంజూరయ్యేదెన్నడు ?

పాలకుర్తి, ప్రభాతవార్త.

వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకుర్తి మండలానికి మాత్రం గ్రంథాలయాన్ని మంజూరు చేయడంతో జాప్యం చేస్తుంది. పాలకుర్తి మండలం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు ఒక్క గ్రంథాలయం కూడా ఇక్కడ ఏర్పాటు చేయలేదు. ఒకవైపు ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తూ పరీక్షలు నిర్వహిస్తుంది. అయితే మండలంలో ఒక గ్రంథాలయం కూడా లేకపోవడంతో స్థానిక నిరుద్యోగులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు నానా అవస్థలు పడుతున్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే న్యూస్ పేపర్లను తిరగేస్తూ కొంత సమాచారంతో నిరుద్యోగులకు పోటీ పరీక్షల్లో పాల్గొనే పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఇక మరికొందరైతే పెద్దపల్లి, గోదావరిఖనికి వెళ్తుండగా, మరికొందరు ఇంట ర్నెట్‌ను ఆశ్రయిస్తున్నారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో కనీసం న్యూపేపర్లు కూడా దిక్కు లేకపో వడంతో ఉద్యోగ సమాచారాన్ని నిరు ద్యోగులు పూర్తి స్థాయిలో అందుకో లేకపోతున్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లే కాకుండా, వినోదం,తదితర అంశాల్లో గ్రంథాలయాలు లేని కారణంగా స్థానిక నిరుద్యోగులు జ్ఞానాన్ని గ్రహించలే కపోతున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉండి, సాక్షాత్తు జిల్లా విద్యా శాఖ అధికారి మండలానికి ప్రత్యేకాధికారిగా ఉన్న పాలకుర్తిలో గ్రంథాలయం లేకపోవడం పట్ల స్థానిక నిరుద్యోగులు, యువకులు, పుస్తక పాఠకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఈ విషయంలో స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఇస్త్రీ షాపులకు కరెంట్ బిల్లులు పూర్తిగా మాఫీ చేస్తూ విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని యైటింక్లయిన్‌కాలనీ రజక సంఘం అధ్యక్షులు రాపాల రాయమల్లు, ఉపాధ్యక్షులు పైండ్ల రాజయ్య, కంచెర్ల రాజేశం, జాలిగపు రాజమౌళి, ఉప్పుల రవి, సమ్మయ్య, రాములు, బాలాజీ తదితరులు ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ విషయంలో ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే స్థానిక విద్యుత్ శాఖ అధికారులు మాత్రం బిల్లు చెల్లించాలని అంటున్నారని తెలిపారు. అయితే ఇస్త్రీ షాపుల యాజమానులు కరెంటు బిల్లులు చెల్లించలేని ధీనస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సిహెచ్‌పిని సందర్శించిన ఉన్నతాధికారులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఓసిపి 3 సిహెచ్‌పిని రైల్వే, ఎన్టీపీసీ, సింగరేణి ఉన్నతాధికారులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా బొగ్గు రవాణాపై వారు సమీక్షించారు. ఈ సందర్శనలో రైల్వే ఉన్నతాధికారులు కోల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అవినాష్ కుమార్ మిశ్రా, ఎఓ శుభం, ఎన్టీపీసీ జిఎం థామస్, ఎజిఎం ముఖర్జీ, సింగరేణి ఇడి కోల్‌మూవ్‌మెంట్ అల్విన్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు జిఎం ఎ.మనోహర్‌తో సిహెచ్‌పిలో బొగ్గు రవాణాపై సమీక్షించారు. ప్రస్తుతం సిహెచ్‌పి నుంచి బొగ్గు రవాణా, భవిష్యత్‌లో బొగ్గు అవసరాల దృష్ట్యా ఓసిపి 3 సిహెచ్‌పిలో నిర్మిస్తున్న అధునాతన సైలో బంకర్ నిర్మాణం పనులను, సర్వే మ్యాప్ ద్వారా పరిశీలించి దాని ద్వారా బొగ్గు రవాణా,డిమాండ్, వేగవంతమైన బొగ్గు రవాణాకు సమయానుకూలంగా కావాల్సిన రైల్వే వ్యాగన్స్ అందుబాటులో ఉండే విధంగా కార్యాచరణ, అందుకు తగిన విధగా రైల్వే ట్రాక్ లే అవుట్ మార్పులు సూచనలు చేశారు. వారి వెంట ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, ఓసిపి 3 మెనేజర్ రమేష్, సిహెచ్‌పి ఇన్‌ఛార్జి సదానందం, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఓసిపి 3 అధికారులున్నారు.

## కమ్యూనికేషన్ విభాగాన్ని అభినందించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 కమ్యూనికేషన్ విభాగాన్ని ఏరియా జిఎం ఎ.మనోహర్ రావు ఆదివారం తన ఛాంబర్‌లో అభినందించారు. ఈ నెల 18వ తేదీన హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన అన్ని ఏరియా కమ్యూనికేషన్ విభాగాల అధికారుల, కో ఆర్డినేటర్ల సమీక్ష సమావేశంలో ఆర్జీ 2 ఏరియాకు లభించిన గుర్తింపుపై స్పందిస్తూ జిఎం ఎ.మనోహర్ డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి బి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పీవో మండల శ్రీనివాస్, కో ఆర్డినేటర్ బి.దేవారెడ్డిని ప్రశంసించారు.

## ఆహారంలో పురుగుల నివారణ చర్యలు చేపట్టాలి

**- 22 క్వింటాళ్ల బియ్యాన్ని వాపస్ చేయాలి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం గురుకుల హాస్టల్‌లో పిల్లలు తీసుకుంటున్న ఆహారంలో పురుగుల వస్తున్నాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్‌తోపాటు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సతీష్ హాస్టల్‌కు చేరుకొని సందర్శించారు. పిల్లలకు ఇస్తున్న ఆహారాన్ని వారు పరిశీలించారు. ప్రస్తుతం హాస్టల్‌లో ఉన్న 22 క్వింటాళ్ల బియ్యాన్ని వెంటనే వాపస్ చేయాలని అన్నారు. హాస్టల్‌లో సందర్శించిన నాయకులతో వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పురుగుల నివారణకు ఎన్ని చర్యలు తీసుకున్న పూర్తిగా నివారింలేకపోతున్నామని తెలిపారు. ఆహారంలో పురుగుల నివారణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను వారు కోరారు. అదేవిధంగా నిల్వ ఉన్న ధాన్యంలో అధిక మొత్తంలో పురుగులన్నాయని, వాటిని వాపస్ చేయాలని అన్నారు.

మెటుపల్లి వార్త

# ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 97వ జయంతి వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 97వ జయంతి వేడుకల సందర్భంగా శనివారం నుండి 23వ తేది బుధవారం వరకి నిర్వహించుకోవడం జరుగుతుందని సమితి కన్వీనర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం ప్రపంచ వ్యాప్త సత్యసాయి సేవా సంస్థల మహిళా డే పురస్కరించుకుని సుమారు 150 మంది మహిళలచే ప్రత్యేక అధ్యాత్మిక పూజా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి మహిళలందరూ చక్కటి వస్త్రధారణతో మంగళహారతులతో సాయి మందిరానికి చేరుకుని గణపతి పూజ, లక్ష్మి పూజ, ధన్వంతరి పూజ, కుంకుమ పూజ మొదలగు కార్యక్రమానికి భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. అనంతరం విశ్వకళ్యాణ శ్రేయస్సు కొరకు



మహిళలందరూ చక్కటి నామస్మరణతో మంగళ హారతులతో నగర సంకీర్తన కార్యక్రమంలో పాల్గొని సత్య సాయి మందిరంలో లలిత త్రిపుర సుందరి, మాత సత్య సాయి బాబా వారికి సామూహిక విశేష హారతులు సమర్పించు కున్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక సత్య సాయి మందిరం కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ... భగవంతుని యొక్క అనుగ్రహం కొరకు ప్రతి ఒక్కరు నిత్యం నామ స్మరణ చేస్తూ వీలైనంతవరకి అవసరం ఉన్న చోట ఇతరులకు సహాయపడుతూ సేవా భావాన్ని కలిగి ఉండాలని సేవ చేస్తే సేవ్ అవుతారని స్వామి చెప్పారని అన్నారు. నవంబర్ 23వ తేది బుధవారం సత్యసాయి బాబా వారి 97వ జయంతి వేడుకల్ని చాలా ఘనంగా నిర్వహించు కోవడానికి ఏర్పాట్లు జరుగు తున్నాయని సేవా సమితి మహిళా విభాగ సభ్యులు సీనియర్ భక్తులు చందా పారిజాతం, డాక్టర్ సావిత్రి, శోభారాణి, విశాలక్ష్మి, మహిళా విభాగ కో ఆర్డినేటర్ చందా గిరిజ, గన్ను ప్రియ తదితర సాయి సేవకులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**రామగిరి, నవంబర్20, ప్రభాతవార్త**



మండలంలోని సెంటీనరీకాలనీలో గల శ్రీకొందడ రామాలయం, షిర్డిసాయి ఆలయంలో ఆదివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఆలయ కమీటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివరాలోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ గల శ్రీకొందడ రామాలయం, షిర్డిసాయి ఆలయంలో కార్తీక మాసంలోప్రతి సంవత్సరం వ్రతం ఆచరిచడం జరుగుతుంది అందులో భాగంగా ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు వేణుమనోహరా చార్యుల వేధమంత్రోర్చణల మధ్య ఉసిరి వనం కింద వ్రతంను ఆచరింప జేశారు. ఈ కార్యక్రమంలో కమీటి చైర్మెన్ పూదరిసత్యనారాయణ గౌడ్, వైస్ ఎంపిపి కాపురబోయిన శ్రీదేవి, కమీటీ కర్యదర్శి రవీందర్, బేగంపేట్ ఎంపిటీసీ కరుణ, తదితరులున్నారు.

## ఒపెన్ టెన్త్, ఇంటర్‌పై అవగాహన సదస్సు

**- కరస్పాండెంట్ కునమల్ల దేవానంద్**

**చొప్పదండి ప్రభాతవార్త:**



ఒపెన్ తరగుతలకు విధిగా హజరు కావాలని చొప్పదండి ఒపెన్‌టెన్త్, ఇంటర్ తరగతులకు విద్యార్థులువిధిగా హజరు కావాలని ట్రస్మా మండల శాఖ అద్యక్షులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, జిల్లా నాయకులుగుర్రం ఆనందరెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్‌లు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎక్స్‌లెంట్ పాఠశాలో నిర్వహిస్తున్న ఒపెన్ టెన్త్,ఇంటర్ తరగతులను కరస్పాండెంట్ కునమల్ల దేవానంద్ అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో విద్యార్థులకు అవగాహన పరిచారు. ప్రతి ఆదివారం విధిగా తరగతులకు హజరు కావాలని సూచించారు. ఈ అడ్మిషన్స్ ఈ నెల 21 వరకు ఉంటాయని తెలిపారు. ఒపెన్ టెన్త్ ఇంటర్ సర్టిఫికెట్‌లు రెగ్యులర్‌గా విద్యార్థులకు ఉన్న సర్టిఫికెట్‌లతో సమాన అర్హత ఉంటుందనితెలిపారు. విద్యను కొనసాగించడానికి ఒపెన్ విద్య ఉపయోగపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కో ఆర్డినేటర్ విజయ్‌కుమార్, గన్ను సత్యనారాయణ రెడ్డి, గోవులకొండ అనిల్, పలువురు విద్యార్థులు పాల్గోన్నారు.

## నూతన వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్‌కు సన్మానం

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండలపరిధిలోని పెద్దకుర్మపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ తొట్ల గంగమల్లయ్య, ఉపసర్పంచ్ మావురం దామోదర్ రెడ్డి ఆద్వర్యంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మెన్ తొట్ల తిరుపతి, అమ్ముల కొమురయ్య, ప్రాథమిక గొర్ల కాపర్ల సహకార సంఘం అద్యక్షులు కూకట్లఅశోక్, కుర్మ సంఘం అద్యక్షులు కూకట్ల ఓదేలు, కడారి రాజయ్య, చెగంటి రవి రైతులు పాల్గోన్నారు.

## ఆర్.ఎం.పి., పి.ఎం.పి. ల కార్యవర్గం ఎన్నిక

**రామడుగు ప్రభాతవార్త:**



మండల పరిదిలోని ఆర్.ఎం.పి., పి.ఎం.పి. వైద్యుల నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అద్యక్షులుగా లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బాబ్జి, కోశాధికారిగా నాగరాజును ఎన్నుకున్నారు. ఎన్నికల్లో జోనల్ అద్యక్షులు మనోహర్, జూనియర్ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, జిల్లా అద్యక్షులు కాసం రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న మదవుని నరసింహరాజు, జిల్లా కోశాధికారి యాదగిరి సంపత్, ఎఱ్ఱా మల్లేశం ఆద్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.

## సిపిఎస్ వ్యవస్థను రద్దు చేయాలి

**-జిల్లా అధ్యక్షుడు ప్రొ.నునావత్ రాజు**

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

317జిఒలో ఏర్పడ సమస్యలు పరిష్కరించాలని సిపిఎస్ వ్యవస్థను రద్దు చేయాలని టిటియు జిల్లా అధ్యక్షుడు ప్రొ.నునావత్ రాజు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన టిటియు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ అటెండెన్స్‌లో హాజరు నమోదు సమయం తప్పిదాలపై సవరణ చేయాలని,అభివృద్ధి పనుల గ్రాంట్ విడుదల చేయాలని, స్కూల్ మెంటెనెన్స్ కొరకు పర్మినెంట్‌గా వర్కర్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించాలని కమిటికి విజ్ఞప్తి చేశారు.

## ఎంపి అర్వింద్‌ని పరామర్శించిన బిజెపి శ్రేణులు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి ఇంటిపై టిఆర్ఎస్, జాగృతి నాయకులు దాడికి పాల్పడి ఇంట్లో సామాగ్రిని ధ్వంసం చేసి ఇంట్లో మనుషులను భయభ్రాంతులను చేయగా ఎంపి అర్వింద్‌ను ఆయన నివాసంలో పట్టణానికి చెందిన బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డా.జెఎన్.వెంకట్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా డా.జెఎన్.వెంకట్ మాట్లాడుతూ ఎంపి అర్వింద్ చేసిన ఆరోపణలను ఋజువు చేసుకునే సామర్థ్యం లేకే ఎమ్మెల్సీ కవిత తన అనుచరులను ఎంపి ఇంటికి పంపి దాడి చేయించిందని ఇది ముమ్మాటికి అప్రజాస్వామికమేనని తెలిపారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ ఆరాచకాలపై ఎంపి అర్వింద్ చేస్తున్న పోరాటంలో తాము ఆయన వెంట నడిచేందుకు ఎల్లప్పుడు సిద్దమేనని తెలిపారు. ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వ ఆరాచకాలను అన్ని గమనిస్తున్నారాని రాబోయే రోజుల్లో వారే తగిన గుణపాఠం చెబుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం నగర్ సంక్షేమ అభివృద్ధి సంఘ ఎన్నికలు ఏకగ్రీవం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

పట్టణంలోని సాయిరాంనగర్ సంక్షేమ అభివృద్ధి సంఘ ఎన్నికలు ఆదివారం సాయిబాబా మందిరం ఆవరణలో ఏకగ్రీవంగా జరిగాయి. కాగా అధ్యక్షునిగా నాయిని శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎలుగందలు చొక్కయ్య, ప్రధాన కార్యదర్శిగా డా.పడకంటి అనిల్, సహాయ కార్యదర్శిగా డా.బుర్ర రవిగౌడ్, కోశాధికారిగా ర్యాగల్ల కిషన్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సాయిరాంనగర్ అభివృదిధ కోసం పల తీర్మానాలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## వింత వ్యాధితో బాదపడుతున్న చిన్నారి

**-ఆర్థిక సాయం కోసం కుటుంబం ఎదురుచూపు**

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

మండలంలోని యామాపూర్ గ్రామానికి చెందిన అల్లెపు నర్సయ్య-రజిత దంపతులకు ముగ్గురు కుమార్తెలుండగా రెండవ కూతురు శ్రావణి(11) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతుంది. కాగా కొద్ది రోజులుగా శ్రావణి కంటి నుండి ప్రారంభమైన ఇన్ఫెక్షన్ ఒళ్ళంతా సోకి తీవ్ర ఆనారోగ్యానికి గురైంది. గత కొన్ని నెలల క్రితమే తండ్రి నర్సయ్య ఆనారోగ్యంతో మృతి చెందాడు. కాగా తల్లి రజిత కూలీపనులు చేస్తూ పూరి గుడిసెలో నివసిస్తూ పిల్లలను తన కంటికి రెప్పలా కాపాడుతూ వస్తుంది. అంతా సాఫీగా జరుగుతున్న తరుణంలో కన్నెర్ర చేసిన విధి శ్రావణికి అనారోగ్య రూపంలో ప్రత్యక్షమైంది. దీంతో తనకు తోచిన చోట అప్పులు చేసి వైద్య పరీక్షలు చేయించగా తదుపరి వైద్యం కోసం అధికంగా డబ్బులు అవసరమని దాతలు సహకరించి సహాయం చేయాలని దీనంగా ఎదురుచూస్తుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న కూతుళ్ళను చూసుకుంటూ కన్నీరు మున్నీరుగా విలపిస్తూ దాతల కోసం ఎదురు చూస్తూ ఎవరైనా ముందుకు వచ్చి తమకు తోచిన సాయం చేసి నిండు పాణాన్ని కాపాడాలని తల్లి ఆవేదన వ్యక్తం చేస్తుంది.

**దాతలు ముందుకు వచ్చి ఓ నిండు ప్రాణంను కాపాడండి...తలారి మనీషా ఆనంద్, సర్పంచ్ యామాపూర్**

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని నిండు ప్రాణాన్ని కాపాడాలని సర్పంచ్ తలారి మనీషా ఆనంద్ పిలుపునిచ్చారు. ఒక నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారికి మనమందరం అండగా ఉండాలని ఎవరికి తోచిన సాయం వారు చేయాలని తెలిపారు. ఎవరైనా సాయం చేయదలుచుకున్నవారు ఫోన్ ఫే, గూగుల్ పే 9849776205 చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా టైగర్ టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మైసూర్ పులి టిప్పు సుల్తాన్ 272వ జయంతి సందర్భంగా మెట్‌పల్లి టిప్పు సుల్తాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాల వేసి ఆదివారం ఘన నివాళులర్పించారు. ఈ సంద్భంగా యూత్ అధ్యక్షుడు అహ్మెద్ మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం అర్పించారాని ఆయన చరిత్రను గుర్తుకు చేశారు. ప్రతి ఒక్కరూ టిప్పు సుల్తాన్ ఆడుగుజాడల్లో నడవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు గఫూర్ చాంద్, ఉపాధ్యక్షుడు తోసిఫ్, యూత్ సభ్యులు అక్రమ్, అబ్దు, నదీమ్, సులేమాన్, తదితరులు పాల్గొన్నారు.

## జీవిఆర్ కలిసిన వాక్ఫ్ బోర్డు నెంబర్ ఆస్మానవీద్

**మానకొండూర్, ప్రభాతవార్త:**



కరీంనగర్ టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సయ్యద్ నయీమ్ సతీమణి అస్మానవీద్ సోషల్ వర్కర్, వాక్ఫ్‌బోర్డు మెంబర్‌గా నూతనంగా నియమితులైన సందర్భంగా సుడా చైర్మన్ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్కగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వస్త్రలంకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి, జీవీఆర్

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం ఊటూర్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్‌సుమలత కూతురు సాయిమనశ్విని నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, టీఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పాల్గొని పాపను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు రోడ్డ పృథ్వీరాజ్, మాజీ జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, ఊటూరు సొసైటీ అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, పడాల సతీష్, సంగీతఅభిలాష్, యాదగిరి, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, పార్నంది కిషన్, ఎడ్ల గణపతి, నెల్లి మురళి, శంకర్, మాజీ ఉపసర్పంచ్ అశోక్, సిరిశెట్టి రాజేందర్, పున్నం మల్లయ్య, సంగం డైరెక్టర్లు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నారాయణ సుదర్శన యాగం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఏకదశాహ్నిక ఏక కుండాత్మక శ్రీలక్ష్మి నారాయణ సుదర్శన యాగం కొనసాగుతుంది. ఆదివారం నంబి నృసింహచార్యులు వారి ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న సుదర్శన యాగం నేటికి 10 రోజులుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఆదివారం పూర్ణాహుతి నిర్వహించారు. సోమవారం మహా పూర్ణాహుతి కార్యక్రమంలో ముగియ నున్నది. వేద మంత్రోచ్ఛారణలతో దేవాలయంలో కార్యక్రమాలు కొనసాగు తున్నట్లు ఆలయ నిర్వహకులు పేర్కొన్నారు. యాగం తిలకించేందుకు వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంబి విజయ పార్థసారథి, నంబి రాంగోపాల చార్యులు, నంబి మధుసూదన చార్యులు, నంబి విష్ణుస్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తొలి దశ నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయ్యేదాక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచిన పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్ల పెన్షనర్స్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ శాసన మండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్ గౌరవాధ్యక్షునిగా ఏర్పాటు చేసిన అసోసియేషన్ టీ ఉద్యోగుల జేఏసీ అనుబంద సంఘమని, రాష్ట్ర అధ్యక్షునిగా గాజుల నర్సయ్య కొనసాగుతున్నారన్నారు. స్వామిగౌడ్, గాజుల నర్సయ్యల ఆధ్వర్యంలో గత వారం రోజుల క్రితం సమస్యలను పరిష్కరించాలని మంత్రి కేటీఆర్‌కు వివరించగా సానుకూలంగా స్పందించారన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్‌మోహన్, కోశాధికారి లక్ష్మినారాయణ, చిలుక గంగారాం, సైఫొద్దీన్, మురళి, రాజయ్య, సయ్యద్, సాజిద్ అలీ, శ్రీరాములు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న టీఆర్ఎస్ పార్టీ

### -జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్, ప్రభాతవార్త:



టీఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని దేవంపల్లి గ్రామంలో టీఆర్ఎస్, బీజేపీ పార్టీలో నుండి పలువురు కార్యకర్తలు మహిళలు కాంగ్రేస్ పార్టీలో డాక్టర్ సత్యనారాయణ సమక్షంలో చేరినారు. కాంగ్రేస్ పార్టీలకు విచ్చేసిన కార్యకర్తలకు కవ్వంపల్లి సత్యనారాయణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ, డబల్ బెడ్ రూమ్, దళితబంధు, మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇంటికి ఉద్యోగం, మూడెకరాల భూమి అనేక హామీలను ఇచ్చి ఏఒక్కటి అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రజలను మోసం చేస్తున్న టీఆర్ఎస్ పార్టీకి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పేదల పక్షాన పోరాటం చేస్తున్న కాంగ్రేస్ పార్టీకి ప్రజలు ఆదరించాలని కోరారు. టీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రాబోయే 2023లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరాల చారి, మానకొండూర్ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, జిల్లా అధికార ప్రతినిధులు రామిడి తిరుపతి, కొత్తకొండ శంకర్, మాజీ సర్పంచ్‌లు బాకారం శ్రీనివాస్, దాడి కొమురయ్య, సొసైటీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్, నాయకులు గసిగంటి సంపత్, కనకం అశోక్, మర్రి ఒదెలు, కొమురయ్య, కొంద్ర సురేష్, రేణిగుంట బాబు, పవన్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ముస్తాబాద్, ప్రభాతవార్త :



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ వాల్ పోస్టర్‌ను రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముదిరాజ్ మత స్యకారుల కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి వాటిని అమలు పరిచి ముదిరాజ్‌ల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ఎంతో కృషిచేశారని అన్నారు. ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ 21-11-2022 సోమవారం రోజున ప్రపంచ మత్స్యకారుల దిన్సోతవం సందర్భంగా ప్రతీగ్రామంలో ముదిరాజ్ సంఘం సభ్యులంతా కలిసి ముదిరాజ్ జెండాను ఎగురవేసి మన ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ చిగురు నరేష్, మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు గొడుగు శంకర్, కోశాధికారి రంజాన్ వెంకటేశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల అంజయ్య, సతీష్, చీకోటి నర్సింలు, సహాయ కార్యదర్శి గీస భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు యూనిట్ ప్రారంభం

రుద్రంగి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళితబంధు కార్యక్రమంలో భాగంగా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బడుగు ప్రభాకర్‌కు యూనిట్ మంజూరు కాగా ఏర్పాటు చేసిన హోటల్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డితో కలిసి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇట్టి పథకాన్ని దళిత సోదరులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు స్వరూపారాణి మహేష్, లావణ్య, జడ్పిటిసి మీనయ్య, సర్పంచ్ ప్రభలత మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 23 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డా. విజయ్, కౌన్సిలర్ కూతురు రాజేష్, సర్పంచ్ నారాయణ, ప్రభాకర్, రాయికల్ సర్పంచుల ఫోరం శ్రీనివాస్, రైతు బంధు సమితి రాయికల్ మండలం కన్వీనర్ మోహన్‌రావు, రమేష్, మనోహర్‌రావు, దాసు, పట్టణ ఎస్టీ సెల్ శ్రీరామ్ బిక్షపతి, జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు శేఖర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటార్ల దొంగలు, ముగ్గురిపై షీట్ ఓపెన్

### ఎస్సై దాస సుధాకర్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలో గత అక్టోబర్ నెలలో వ్యవసాయ బావుల వద్ద నుండి మోటార్లు దొంగతనం చేసిన నవాబుపేట గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను రైతుల ఫిర్యాధు మేరకు అరెస్టు చేసి వారి వద్ద నుండి వ్యవసాయ బావుల పంపు మోటార్లను స్వాధీనపరుచుకొని జైలుకు పంపించడం జరిగిందని ఎస్సై సుధాకర్ అన్నారు. సదరు మోటార్ల దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులు సీత రాజు, యెన్నం నీరజ్, ఎలుకపల్లి పర్షయ్యలపై నిరంతరం నిఘా ఉంచడం కోసం వీరిపై చిగురుమమామిడి పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్ ను ఓపెన్ చేయడం జరిగిందన్నారు. ఇట్టి నేరస్థులపై నిరంతరం నిఘా ఉంటుందని, మండలంలో ఎవరైనా తరుచు నేరాల్లో పాల్గొంటే వారిపైన షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతందని, ఎవరైనా చట్టపరిధిలోనే వ్యవహరించాలని ఎస్సై కోరారు.

# రాష్ట్రంలో నూతన గ్రంథాలయ ఏర్పాటు కృషి

- గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలు
- పుస్తక పఠనంతోనే మేధాశక్తి పెంపొందుతుంది
- ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గ్రంథాలయాలు ఒక విజ్ఞాన కేంద్రాలు దేవాలయాలతో సమానమని, నిరంతర పుస్తక పఠనం ద్వారా జ్ఞానం పొందుతారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జాతీయ పురస్కరించుకొని ఆదివారం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ పాల్గొన్నారు. అనంతరం వివిధ భాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో 2 కోట్లతో నూతన గ్రంథాలయం నిర్మాణం చేపట్టడం జరిగిందని త్వరలోనే పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. గ్రంథాలయం ఒక దేవాలయం వంటిదని,రాయడం చదవడం ద్వారానే ఎక్కువ కాలం గుర్తు చేసుకునే అవకాశం ఉందని విద్యార్థులు వాటిని పాటించాలని సూచించారు. ప్రతి విషయాన్ని ప్రశ్నించడం ద్వారానే కొంత నేర్చుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని అన్నారు.హైకోర్టు మాజి న్యాయమూర్తి ప్రకాష్,



గ్రంథాలయానికి పుస్తకాలు జగిత్యాల ఎమ్మెల్యేకు అందించారు. ఎమ్మెల్యే, హైకోర్ట్ మాజీ న్యాయమూర్తులు ఇరువురి సమక్షంలో లైబ్రేరియన్‌కి సహిత గ్రంథాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్ట్ రిటైర్డ్ జడ్జి ప్రకాష్ రావు, జగిత్యాల జిల్లా జడ్జి జితేందర్,కార్యదర్శి సరిత,ఎంపిపి రాజేంద్ర ప్రసాద్, సర్పంచ్‌లు సత్తమ్మగంగారాం, తిరుపతి, ఎంపిటిసి సురేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గంగాధర్, టీచర్స్ తరంగిణి,అనిత చందన, విజయలక్ష్మి, నాయకులు యంఏ అరిఫ్, బాగోజి ముకేష్, ఖన్నా, శేఖర్, వంశీ, అధ్యపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# ఆదిత్య గ్రీన్ హోమ్స్‌ను ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి

- రానున్న రోజుల్లో సుందరమైన నగరంగా జమ్మికుంట



**జమ్మికుంట, ప్రభాత వార్త:** రానున్న రోజుల్లో సుందరమైన నగరంగా జమ్మికుంట పట్టణం రూపుదిద్దుకుంటుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవాపూర్ రోడ్‌లో గల శ్రీ లక్ష్మి గణపతి కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో ఆదిత్య గ్రీన్ హోమ్స్ పేరిట నెలకొల్పిన వెంచర్‌ను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డితో కలిసి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో వ్యాపార కేంద్రంగా పేరొందిన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పట్టణాలలో మాదిరిగా గ్రీన్ హోం పేరిట ఇండ్లను నిర్మించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు హైదరాబాద్, ముంబై, బెంగళూరు వంటి నగరాలకు వెళ్ళకుండా సమీప పట్టణంలో మంచి ఇల్లు దొరకడం ఈ ప్రాంత ప్రజలకు ఆనందదాయకం అని అన్నారు. వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన జమ్మికుంట పట్టణానికి చుట్టూ ఉన్న జిల్లాలతో ఎంతో అనుబంధం ఉందని జమ్మికుంట పట్టణంలో ప్రస్తుతం 50వేల జనాభా ఉన్నప్పటికి రానున్న రోజుల్లో ఇంకా జనాభా రెట్టింపు అవుతుంది కాబట్టి గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు దీటుగా తమకు అందుబాటులో ఉండే విధంగా తమ పరిసర ప్రాంతాల్లో వెంచర్లు ఏర్పాటు కావడం ద్వారా ప్రజలకు పట్టణీకరణ సౌలభ్యం కలుగుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్ తర్వాత ఆ పట్టణాలలకు దీటుగా అంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఏదంటే అది ఒక జమ్మికుంట మాత్రమే అని, రానున్న రోజులలో హుజురాబాద్, జమ్మికుంట కలిసిపోయి తెలంగాణ రాష్ట్రంలో మరోక కొత్త పట్టణం ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా ఇలా వెంచర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సుందరమైన ఇళ్ళను నిర్మించ తలపెట్టిన లక్ష్మి గణపతి కన్స్ట్రక్షన్ వారిని ఈసందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సినీనటి ఇంద్రజ, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం,ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కౌన్సిలర్లు, హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి, స్థానిక సిఐ రామచంద్ర రావు, వెంచర్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



# వైద్య వృత్తిలో వైద్యులకు ధైర్యం ఉండాలి

- రోగులకు వైద్యులకు మంచి సంబంధం ఉండాలి
- వైద్య వృత్తిని వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో చూడాలి
- సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో వినోద్ కుమార్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** వైద్య వృత్తిలో వైద్యులు ఎప్పుడు భయపడకూడదని అని ధైర్యంగా ఉండి రోగులకు వైద్య సేవలు అందించాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో ఆదివారం సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... వైద్య వృత్తిలో వైద్యులకు రోగులకు మంచి సంబంధాలు ఉండాలని వైద్యులు రోగులకు వైద్యం చేసేటప్పుడు భయపడి దూర ప్రాంతాలకు వరంగల్, హైదరాబాద్‌కు పంపించకుండా రోగులకు ధైర్యం చెప్పి వైద్య సేవలు అందించాలని వారు సూచించారు. ధైర్యంతోనే రోగులకు సగం రోగం నయమవుతుందని ఆయన






అన్నారు. అక్కడ వారు చేసేది ఇక్కడ మీరు చేసేది ఒకటే వైద్యం అని వైద్యచికిత్సలో రోగులకు ఏమైనా జరిగితే ఆసుపత్రులపై దాడులు డాక్టర్లపై దాడులు జరుగుతాయని భయం ఉండకూడదని అన్నారు. వైద్య వృత్తిని వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో చూడాలని ఆయన సూచించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు డాక్టర్లకు సహకరించాలని సూచించారు. ముఖ్య అతిథులుగా హజరైన ప్రజా ప్రతినిధులను ఆసుపత్రి యాజమాన్యం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, కేడిసిసిబి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, నాయకులు పొనగంటి మల్లయ్య, ఆలేటి శ్రీరామ్, సామాల రాజారెడ్డి, అంబాల ప్రభాకర్, అంబాల రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఐఎంఏ అధ్యక్షులు ఏ. సుధాకర్ రావు, ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ ముషం సురేష్, డాక్టర్ ముషం ప్రణీత, డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ ఉడుగుల అనిత, డాక్టర్ కామిశెట్టి కిషోర్ కుమార్, ఆసుపత్రి మేనేజ్‌మెంట్ పడాల కిరణ్ గౌడ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుందరగిరి సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు షోకాజ్ నోటీసులు

- పంచాయితీ అధికారి విచారణలో 6,56,022 తేలిన అభ్యంతరకర సొమ్ము
- షోకాజ్ నోటీస్ ముట్టిన 15రోజుల్లోగా సంజాయిషి సమర్పించాలని ఆదేశించిన వైనం
- గడువులోగా సంజాయిషి సమర్పించని యెడల, చట్టప్రకారం తదుపరి చర్యలు తప్పవు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ ఉపసర్పంచ్‌తో బాటు పలువురు వార్డు సభ్యులు సర్పంచ్, పంచాయితీ కార్యదర్శిపై నిధుల దుర్వినియోగం చేసినారనే ఫిర్యాధు మేరకు డివిజనల్ పంచాయితీ అధికారి కరీంనగర్ గారి విచారణ నివేధి ప్రకారం 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ:40,000 వీధి లైట్లు, బ్లీచింగ్ పౌడర్ బ్యాగులు, సింగిల్ ఫేజ్ మోటార్ రిపేర్‌లకు సంబంధించిన బిల్లులు సమర్పించలేదు, పంపు మెకానిక్ జీతం కొరకు వెచ్చించిన రూ: 20,000 అక్విటెన్స్ రిజిష్టర్, లాగ్ బుక్‌లో ఎంటర్ కాబడలేదు, 2020-21లో డస్ట్‌బిన్‌ల కొనుగోలుకు గాను రూ: 1,06,624 బిల్లులు సమర్పించలేదు, స్టాక్ రిజిష్టర్‌లో జమచేయలేదు, పైప్‌లైన్ లీకేజీ, ఎల్ఈడీ లైట్ల కోసం రూ: 36,000 బిల్లులు, ఓచర్లు సమర్పించలేదు, స్టాక్ రిజిష్టర్ నిర్వహించలేదు, రూ: 1,53,996 మొత్తానికి ట్రీ గార్డుల కొనుగోలుకు సంబంధించిన బిల్లులు సమర్పించలేదు, ట్రీగార్డుల సంఖ్య వివరాలు స్టాక్ రిజిష్టర్‌లో జమచేయలేదు, అడ్వాన్స్ సొమ్ము రూ: 1,95,232 సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి గార్లకు విచారణ సమయంలో డివిజనల్ పంచాయితీ అధికారి గుర్తు చేసే వరకు సంబంధిత పద్దులు తిరిగి చెల్లించలేదని, అనంతరం చెల్లించబడినదని విచారణ అధికారి తెలిపారు. కర్రలకు కొనుగోలుకు వెచ్చించిన మొత్తం రూ: 15,200లకు సంబంధించిన బిల్లులు సమర్పించలేదని, 2021-22లో రూ: 14,700 మొత్తానికి సంబంధిత అధికారులచే ధృవీకరణ లేని వోచర్‌లు సమర్పించబడ్డాయని, అదే లావాదేవీలతో రూ: 30,170 బిల్లు జీఎస్టీ లేకుండా ఉందని, రూ: 32,800 పారిశుద్ధ నిర్వహణ కొరకు సంబంధించిన ఓచర్‌లు సమర్పించబడ్డాయి కానీ సంబంధిత అధికారుల ధృవీకరణలు లేకుండా ఉన్నాయని, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలుకు బిల్లు నంబర్లు, తేదీలు సంబంధిత క్రమంలో లేవు కాబట్టి రూ: 11,220 అభ్యంతరకరముగా గుర్తించబడినదని విచారణ అధికారి తెలిపినారు. పై మూడు సంవత్సరాలకు మొత్తం అభ్యంతకర సొమ్ము రూ: 6,56,022గా విచారణ అధికారి వారి నివేదికలో తెలిపినారు.

**డివిజనల్ పంచాయితీ అధికారి విచారణ, నివేధిక ప్రకారం** పైన తెలిపిన ఆర్ధిక అభ్యంతరాలు ఉన్నాయని పరిశీలనలో తేలినందున, తెలంగాణ పంచాయితీ రాజ్, ,చట్టము 2018లోని సెక్షన్ 70(04) ప్రకారం సర్పంచ్, ఉపసర్పంచ్ గారలు సంయుక్త సంతకదారులు అయినందున ఇట్టి దుర్వినియోగానికి సర్పంచ్, ఉపసర్పంచ్ గార్లు సమాన బాద్యత వహించ వలసియుండునని, అభ్యంతరకర వ్యయం చేసినందున తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 37(5) నిబంధన ప్రకారం వారిపై ఎందుకు చర్యలు గైకొనకూడదో, తగు వివరణతో కూడిన సంజాయిషిని ఈ షోకాజ్ నోటీస్ ముట్టిన (15) దినములలో సమర్పించాలని, గడువులోగా సంజాయిషి సమర్పించని యెడల, లభ్యముగాగల ఆధారములతో మీపై చట్టప్రకారం తదుపరి చర్యలు గైకొనబడునని తెలుపనైనదని విడిజనల్ పంచాయితీ అధికారి కరీంనగర్ గారు తెలిపినట్లు సమాచారం.

# ఏళ్ళుగా ఉంటున్న అధికారులతో కార్మికులకు సమస్యలు.?

**రామగిరి, నవంబర్20, ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో ఏళ్ళుగా ఒకే శాఖలో పాతుకు పోతున్నారు. దీంతో ఉన్నతాధికారుల పరిచయాలు, స్థానికంగా వివిధ నాయకుల పరిచయాలు అనేకంగా పెరగడం జరుగుతోంది. ఈ క్రమంలో కార్మిక సంక్షేమ పరిపాల అందించే క్రమంలో అనేక నిర్లక్ష్యంతో కార్మికులు వివిధ పనుల కొరకు చుట్టు ప్రదక్షిణలు చేయడం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో పాటు ఈ రెండు శాఖల్లో ఏళ్ళుగా ఉన్న అధికారులతో పలు సమస్యలు తల్తేతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. దానికి నిదర్శనమే గతంలోనే పలు కథనాలను ప్రచురిచడం జరిగింది. అందులో ఓ కథనం తీసుకుంటే ఇటీవలే మూడు నెలల క్రితం వరకు జరిగిన నిర్లక్ష్యం కథనం. కార్మిక ముఖ్యమైన సంక్షేమ ఆరోగ్యా శాఖలో ఇద్దరు కార్మికులను ఎలాంటి డిప్యూటేషన్లు లేకుండా వారి మాస్టర్లు ఏఎల్‌పిలో ఉండాగా, వారి విధులను (సేవలను) ఆనధికారికంగా స్థానిక డిస్పెన్సరీలో వినియోగించుకున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉంది. అయితే సంస్థ కార్మిక సంక్షేమం అందిచడంలో భాగంగా వారిని ఆనధికారికంగా అవసరం నిమిత్తం వాడుకున్నారు. అయితే ఇది బయటకు పొక్కడంతో కథనం ద్వారా బయటకు తీసురావడం జరిగింది. దీంతో వారిద్దరిని ఆనధికారికంగా వినయోగించకోవడం ఆపేసి వారిని సంబంధిత గనిలో (అండర్ గ్రౌడ్‌లో) దించుతున్నారు. అయితే రెండు సంవత్సరాలుగా ఆనధికారికంగా ఏ విధంగా వాడుకున్నారు. ఆ సమయంలో ఆనదికారికంగా వినియోగించే క్రమంలో జరిగిన సంఘటనలకు బాధ్యలేవ్వరూ అదే విధంగా అక్కడా మాస్టర్లు పడి డిస్పెన్సరీలో విధులకు ఎలా కేటాయిచారు. అవసరం ఉన్నచో కార్మికులను వాడుకున్నారు అనుకుంటే వారికి రెండు సంవత్సరాలుగా ఎందుకు తాత్కాలికంగా డిప్యూటేషన్ ఇవ్వలేదు.




ఇందులో నిర్లక్ష్యం ఎవరిది. ఆ సమయంలో ఏదైనా జరిగితే ఆ కార్మికులను బలిచేయడంకేనా అనే ప్రశ్నలు వెలువడుతున్నాయి. అలాగే ఇటీవలే జరిగిన కాంట్రాక్టు కార్మికులు హక్కుల కోసం నిరవధిక సమ్మెలో (కాంట్రాక్ట్ ఆఫీస్ బాయ్‌లు) వారి మాట వినకుండా సమ్మె చేశారని, దీంతో పాటు తమ మాటతో విధులకు హాజరు కాలేదనే నేపంతో నిత్యం ఆర్జీ3 కార్యలయంలో నిత్యం 20మందిపై (కాంట్రాక్ట్ ఆఫీస్ బాయ్‌లు) నిర్వహించే సంఖ్యాను పై అధికారుల ఆదేశాలంటూ వారిపై నెపం నెట్టి రోజు ఆరుగురు కార్మికులను కుదించి వారి, వారి కుటుంబాల కడుపుకోతను మిగిల్చారని కాంట్రాక్టు కార్మిక నాయకుల్లోంచి ఆరోపణలు వస్తున్నాయి. ఇదంతా పర్సనల్ విభాగంలో, అదే విధంగా ఐఈడి విభాగంలో ఏళ్ళుగా పాతుకుపోయిన అధికారుల నిర్లక్ష్యంతోనే సమస్యలని కార్మిక వర్గంల్లోంచి, వివిధ కార్మిక నాయకుల్లోంచి నుంచి, ఒకరిద్దరు తొటి అధికారుల నుంచి వారి న్లిక్షర్యంపై గుసగుసలు వెలువడుతున్నాయి. మరి ఇప్పటికైనా ఏళ్ళుగా పాతుకుపోయిన నిర్లక్ష్యం చేస్తున్న రెండు అతి ముఖ్యమైనా ముఖ్యశాల్లోని ఏళ్ళుగా ఉన్న అధికారులను బదిలీ చేసి పారదర్శక పాలనకు శ్రీకారంను చుడుతారో వేచి చూడాలి.

# మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

**- వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు**

**రుద్రంగి, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మత స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో మత్స్యసహకార మహిళా సంఘం నూతనంగా ఏర్పాటు కాగా సొసైటీ సభ్యులైన మహిళలకు రుద్రంగి గంగపుత్ర భవనంలో ఎమ్మెల్యే గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మత స్యకారులపై రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రత్యేక దృష్టి పెట్టి సొసైటీలను ఏర్పాటు చేయడమే కాకుండా ఉచితంగా చేపల పంపిణీ చేసిందన్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు నుండి కెనాల్ ద్వారా రుద్రంగిలోని వివిధ చెరువులు, కుంటలను నింపి మత్స్యకారులకు జీవనోపాధి కల్పించినట్లు పేర్కొన్నారు. ఇటు మత స్యసంపదను అటు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఏకైక ప్రభుత్వం తెరాస ప్రభుత్వమని ఆయన తెలిపారు. అనంతరం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మార్కె ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాబురెడ్డి, ఎంపీపీలు గంగం స్వరూప రాణి మహేష్, బైరగోని లావణ్య, జడ్పిటిసిలు గట్ల మీనయ్య, నాగం



కుమార్, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రావు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి తోకల తిరుమల్, రుద్రంగి గంగపుత్ర సంఘం అధ్యక్షుడు చిట్టపురం గంగాధర్, గంగపుత్ర సంఘం నాయకులు దావల రవి, గజ నర్సయ్య, దావల శంకర్, గాజ భూమయ్య, ఎల్ల గంగాధర్, ఎల్లకొండ గంగారాం, దేశవేని గంగాధర్, సిహెచ్.నర్సయ్య, శంకర్‌తో పాటు పెద్ద ఎతు _న మహిళలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**- రుద్రంగిలో కొలువుదీరిన కొత్త వ్యవసాయ పాలకవర్గం**

**- హాజరైన ఎమ్మెల్యే రమేష్‌బాబు**

**రుద్రంగి, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ రైతులను రాజుగా చూడాలనే ధ్యేయంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నూతనంగా ఏర్పాటు కాగా ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఎమ్మెల్యే రమేష్‌బాబు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఒకప్పటి ప్రభుత్వాలు వ్యవసాయాన్ని దండగా అంటే దాన్ని పండుగగా చేస్తూ తెలంగాణ ప్రాంత బీడు భూములకు కాళేశ్వరం ప్రాజెక్టును కట్టించి మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఎల్లంపల్లి కెనాల్ ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి, చందుర్తి, కథలాపూర్ మండలాలకు సాగునీటిని అందించి సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. సహకార సంఘాలు, వ్యవసాయ మార్కెట్ యార్డు ద్వారా ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర అందిస్తూ కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. గతంలో సనుగుల, చందుర్తి సింగిల్విండో పరిధిలో 55 వేల క్వింటాల్‌ను మాత్రమే కొనుగోలు చేయగా నేడు 2 లక్షల క్వింటాళ్లకు పైగా కొనుగోలు చేశామని ఆయన చెప్పారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేశామని చెప్పేందుకు ఇదే నిదర్శనం అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అలాగే రానున్న సహకార విద్యుత్ సంఘం ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థిని గెలిపించి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఏర్పడ్డ రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఆయన ధన్యవాదాలు తెలియజేసి నూతన మార్కెట్



కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, వైస్ చైర్మన్ కంటె రెడ్డితో పాటు పాలకవర్గం సభ్యులు, శ్యాంసుందర్, లక్ష్మణ్, చత్రులాల్, బాబా తదితరులతో ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని దగ్గర ఉండి జరిపించారు. జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో వివిధ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని ఆమె అన్నారు. రైతుభీమా, రైతుబంధు, షాది ముబారక్, కళ్యాణలక్ష్మితో పాటు వివిధ పెన్షన్లు ప్రజలకు అందజేసి ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీలు గంగం స్వరూపారాణి మహేష్, బైరగోని లావణ్య, జడ్పీటీసీలు గట్ల మీనయ్య, నాగం కుమార్, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రావు, వైస్ ఎంపీపీ చిన్న భూమయ్య, స్థానిక సర్పంచ్ ప్రభలత మనోహర్, ఎంపిటిసి మంచె లావణ్య రాజేశం, ఎంపిడివో శంకర్ నాయక్, నాయకులు గంగం మహేష్, కేసిరెడ్డి నర్సారెడ్డి, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, తలారి నర స య్య, శ్యాం, గణేష్‌తో పాటు మహిళలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి

**- కామర్స్ రంగంలోనే మంచి అవకాశాలు**

**- శాతవాహన యూనివర్శిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ హరికాంత్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యార్థులు ఇష్టపడి చదువుకు న్నప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని శాతవాహన పిజి కళాశాల ప్రిన్సిపల్ హరికాంత్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగిన ఎస్ఎస్‌వి డిగ్రీ,పిజీ కళాశాల వారి స్థితప్రజ్ఞ 2కె22(ఫ్రెషర్స్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిగ్రీ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఘనంగా ఈ స్వాగతోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో మిన్నంటిన ఉత్సాహంతో పాల్గొని రైతు దేశానికి వెన్నెముక అనే ఒక మంచి సందేశాన్ని అందించి ప్రతి ఒక్కరు రైతులను గౌరవించాలని ఈ సందర్భంగా ఒక స్కిట్ ద్వారా తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొని దీనిని ఘనంగా నిర్వహించడంలో వారి పాత్ర ఆమోఘం, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ పిజీ కళాశాల ప్రిన్సిపల్ డా.హరికాంత్ పాల్గొని మాట్లాడుతూ డిగ్రీ విద్యారంగంలో కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులకు ఉన్నటువంటి ఆమోఘమైన గ్లోబలైజేషన్‌లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని అలాగే కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులు అంటేనే ఒక ప్రత్యేకత కామర్స్ విద్యార్థులదే అని ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాతి గాంచిన ప్రతి కార్పొరేట్ విద్యాసంస్థ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థుల వైపు చూస్తుందని అలాగే డిగ్రీ విద్య అంటే కేవలం సర్టిఫికేట్ కోసం కాకుండా ఉద్యోగాన్ని సంపాధించే క్రమంలో ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని అన్నారు. అలాగే ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోపు మునీందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ సాయి విద్యను అందిస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకనేలా తయారు చేస్తున్న ఎస్ఎస్వీ విద్యాసంస్థలపై ఎంతో నమ్మకంతో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరిన కామర్స్ విద్యార్థులను స్వాగతిస్తూ వారికి భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం విద్యాసంస్థల నుంచి అందిస్తానని అలాగే వారికి డిగ్రీతో పాటు కావలసిన ఉద్యోగ నైపుణ్యాలను మొదటి సంవత్సరం నుంచే కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత యాది రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపల్ గోపి మునీంధర్‌రెడ్డి, మహిళా కళాశాల ప్రిన్సిపల్ చిటికెల శ్రీనివాస్‌రెడ్డి, ఏవో శంకరయ్య, అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికారంతోనే పేదల బతుకులు మారుతాయి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం**

**మానకొండూర్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారంతోనే పేదల బతుకులు మారుతాయని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఓఫంక్షన్ హాల్‌లో బహుజన రాజధికార యాత్ర సన్నాహక విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు బోనగిరి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిషాని రామచంద్రం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేపడుతున్న బహుజన రాజ్యాధికార యాత్ర విజవంతం చేసేందుకు కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దోడ్డ సమ్మయ్య, ఉరుముల విశ్వం, జక్కన్ సంజయ్, నల్లాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు అక్కినపల్లి శిరీష, నార్త్‌జోన్ మహిళ కన్వీనర్ కరీంనగర్ జోన్ మహిళ కన్వీనర్ జన్ను స్వరూప, జిల్లా మహిల కోకన్వీనర్ బామండ్ల ప్రమీల, జిల్లా కార్యదర్శిలు మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జిలు ఏనుగుల లింగం, కుమ్మరి సంపత్, జిల్లా కార్యవర్గ సభ్యుడు అక్కి బాలకిషన్, మానకొండూర్ నియోజకవర్గ మహిల కన్వీనర్ జేరిపోతుల సుమలత, నియోజకవరగ ఉపాధ్యక్షుడు మాతంగి మల్లయ్య, కోశాధికారి ఏగోలపు వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.



## పెట్రోల్ పంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన హెచ్‌పి పెట్రోల్ పంప్‌ను ఆదివారం వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. దళితబంధు పథకం ద్వారా యూనిట్లు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, జడ్పీటీసీ నాగం కుమార్, సింగిల్విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, నాయకులు పొన్నాల శ్రీనివాసరావు, పులి సత్యం, సిరికొండ శ్రీనివాస్, సిర్రం తిరుపతి, నిర్వాహకులు మార్త లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థికి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడి లక్ష రూపాయల సాయం

### - సహాయం చేసే నాయకుడు ఉండడం ఓ వరం

### - కొండ రమేష్‌గౌడ్

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**
గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామానికి చెందిన గౌడ కులానికి చెందిన సరస్వతిదేవి మానస పుత్రిక ఎర్ర హారతి అనే నిరుపేద అమ్మాయి హైదరాబాదులో సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూరినతచేసి కాలేజీలో ఫీజు కట్టలేకపోయినందున సర్టిఫికెట్స్ కాలేజీలో ఉండిపోయాయి. ఈ విషయం రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి కాలేజీలో విద్యార్థిని బకాయి పడిన ఒక లక్ష రూపాయలను ఆర్థికసాయం అందించి సర్టిఫికెట్లు కాలేజీ నుండి తెప్పించి సర్టిఫికెట్స్ అమ్మాయికి అందజేశారు. ఆర్థికసాయం చేసిన గోవర్ధన్‌గౌడ్‌కు గంభీరావుపేట మండల గౌడ సంక్షేమ సంఘం సముద్రలింగాపూర్ గౌడ సంఘం వారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కమ్మరి రాజారాం, సదాశివరెడ్డి, మాట్లాడుతూ మా గ్రామంలో ఇటువంటి సేవ చేయడం మాకు ఎంతో స్పూర్తినిచ్చిందని, మీలాంటివారు తప్పకఉండా ముందు ముందు కూడా మా గ్రామంలో నిరుపేద గౌడ కులంలో ఉన్నటువంటి వారిని ఆదుకోవాలని మనస్పూర్తిగా మా గ్రామం తరపున మీకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట గౌడ సంఘం నాయకులు చెరాల వెంకటస్వామిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సముద్రలింగాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు ఎర్ర రామంజగౌడ్, జిల్లా గౌడ సంక్షేమ సంఘం నాయకులు దేవదాస్‌గౌడ్, ముష్కం దత్తాద్రిగౌడ్, రాచర్ల బొప్పాపూర్ ఏఎంసి చైర్మన్ కొండ రమేష్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, నర్సా గౌడ్, సంతోష్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, గోరంటాల గౌడ సంఘం నాయకులు కిష్టాగౌడ్, సముద్రలింగాపూర్ గౌడ సంఘం సభ్యులు ఎర్ర కిషన్‌గౌడ్, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, ఎర్ర శేఖర్‌గౌడ్, ఎర్ర దేవాగౌడ్, దూలాల కిషన్‌గౌడ్, దూలాల నారాగౌడ్, ఎర్ర అంజాగౌడ్, ఎర్ర సత్యనారాయణగౌడ్, ఎర్ర నారాగౌడ్, వేణుగోపాల్‌గౌడ్, మల్లుగారి శ్రీనివాస్‌గౌడ్, ఎర్ర వెంకటస్వామిగౌడ్, తిమ్మాపూర్ దేవాగౌడ్, పాపన్నగారి నారాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఇబ్బందులను పరిష్కరించాలి

### - కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్

**చందుర్తి, ప్రభాతవార్త :**
రైతుల ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు అమ్ముకునే సమయంలో పడుతున్నటువంటి ఇబ్బందులను చూస్తుంటే చాలా బాధేస్తుందన్నారు. అప్పులు చేసి వరి ధాన్యాన్ని పండించి పండిన ధాన్యాన్ని అమ్ముకొని అప్పులు తీరుస్తామని ఆశపడుతున్న క్రమంలో ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. దీనికి తోడుగా తూకంలో 40 కిలోలకు బదులు 42 కిలోల 600 గ్రాముల తూకం వేయడం వల్ల ఒక క్వింటాల్‌కు ఐదు కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో హమాలీ ఖర్చులు సొసైటీ నుండి ప్రభుత్వం చెల్లించిందని ఇప్పుడు ఆ భారం కూడా రైతులపైనే పడుతుందన్నారు. రైతుబంధు ఇస్తున్నామని ఓవైపు గొప్పలు చెబుతూనే దానికి రెండింతలు రైతుల నుండి నిలువు దోపిడీ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ పాలకులకు పార్టీపై పదవుల నియామకాలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. తూకం వేసిన బస్తాలను తరలించడంలో జాప్యం, అదనంగా ఐదు కిలోల నష్టంతో రైతులు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితులో ఉన్నారన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతులకు అండగా నిలబడి వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి జోకిన వెంటనే ఆ బస్తాలను లిక్కర్ లారీలలో ఇసుక లారీలలో అదే విధంగా గ్రామాల్లో ఉన్నటువంటి ట్రాక్టర్ల ద్వారా ధాన్యం బస్తాలను తరలించాలని ప్రభుత్వాధికారులను కోరుతున్నామన్నారు. లేని యెడల రైతు పక్షాన రానున్న రోజుల్లో ఉద్యమించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, సర్పంచ్ నేతికుంట జలపతి, ఎంపిటిసిలు మ్యాకల గణేష్, వేల్పుల వనజ దేవస్వామి, పులి రేణుక సత్యం, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాణాల రవీందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, సోషల్ మీడియా నియోజకవర్గం కోఆర్డినేటర్ బొజ్జ మల్లేశం, డిసిసి కార్యదర్శి ఇందూరి మధు, నాయకులు భీమరాజు కనకరాజు, చంటి ఏసుదాసు, నేవూరి శంకర్‌రెడ్డి, నాగం శ్రీనివాస్, అంచ రామ్‌చంద్రారెడ్డి, సంకోజి హరీష్, ఏరెడ్డి సత్యనారాయణ, దశరథరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## బానయ్యను పరామర్శించిన బిజెపి నేతలు

### - భాజాపా బానయ్యకు అండగా ఉంటుందని భరోసా

**తంగళపల్లి, ప్రభాతవార్త :**అనారోగ్యంతో బాధపడుతున్న నేరెళ్ల బాధితుడు బాణయ్యను బిజెపి నేతలు పరామర్శించి, బాణయ్యకు భాజాపా అండగా ఉంటుందని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి బానయ్యకు భరోసాను కల్పించారు. ఈ మేరకు నేరెళ్ల ఘటన జరిగినప్పటి నుండి వివిధ రకాల అనారోగ్యాలతో బాధపడుతున్నట్లు బిజెపి నేతలకు బాణయ్య తన బాధను వినిపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాలతో బాణయ్యను పరామర్శించినట్లు బిజెపి నేతలు పేర్కొన్నారు. బాణయ్య ఆరోగ్యం బాగుపడే వరకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు. ఇక్కడ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు సురువు వెంకట్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ గిరిజన డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

### - ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ, ఫైన్ ఆర్ట్స కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.సి.ఓ.డి.ఎస్ వెంకన్న కళాశాలలో నిర్మించిన అదనపు గదులను ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. మంచి లక్ష్యాలను ఎంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రజని, వైస్ ప్రిన్సిపాల్ సుధా సింధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర



ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి శేషవస్త్రంతో సత్కరించగా ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు.

## ఎమ్మెల్యే, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త :**
రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కొండ లక్ష్మణ్‌గౌడ్‌కు డైరెక్టర్‌గా స్థానం కల్పించగా పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును గ్రామ సర్పంచి న్యాత విజయ జార్జి, ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. అలాగే డైరెక్టర్ కొండ లక్ష్మణ్ కూడా సన్మానించారు. అలాగ కిష్టంపేట గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము రమేష్‌ను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాల గంగ నర్సయ్య, బింగి స్వామి, రాజయ్య, గౌతమ్ రాజు, ఉపేందర్‌రెడ్డి, బాణాల గంగారెడ్డి, గజవాడ శ్రీనివాస్, సత్యనారాయణ, రమేష్, మల్లేశం పాల్గొన్నారు.



## బండెల్లి పోతుంది.... చెల్లెలా.... సాంగ్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని చాటి చెప్పే బండెల్లి పోతుంది చెల్లెలా అనే వీడియో సాంగ్‌ను ఆదివారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ విడుదల చేశారు. తన వద్ద పిఆర్‌వోగా విధులు నిర్వహిస్తున్న కైరి తిరుపతి గౌడ్ ఆలపించి, నటించిన ఈ వీడియో సాంగ్ కైరి మ్యూజిక్ పేరుతో యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ.... తిరుపతి గౌడ్ మంచి గాయకుడని, అతడితో నాకు 25 ఏళ్ళ అనుబంధం ఉందన్నారు. నాతో కలిసి ఎన్నో వేదికలపై ప్రదర్శనలు ఇవ్వడమే కాకుండా ఆలిండియా రేడియో, దూరదర్శన్‌తో పాటు పలు టీవి ఛానల్లలో తిరుపతి తన గీతాలను ఆలపించి విదేశాలలో సైతం ఎన్నో కళా ప్రదర్శనలు ఇచ్చి మంచి పేరు సంపాదించుకున్నాడని గుర్తు చేశారు. తన గాత్రంతో చక్కని గీతాన్ని అందించడమే కాకుండా మంచి నటనతో మీ ముందుకు వచ్చిన ఈ సాంగ్‌ను ప్రజలు వీక్షించి తిరుపతి గౌడ్‌ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రసమయి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరీంనగర్ సుడా చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావులు తిరుపతి గౌడ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు జడ్‌పిటిసి తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, మానకొండూరు సర్పంచ్ రొడ్డ పృధ్వీరాజ్, నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, సల్ల రవీందర్, నెల్లి మురళి, జాప శ్రీనివాస్ రెడ్డి, సల్ల మహేందర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 33 జిల్లాల మహా పాదయాత్ర కొండగట్టులో ప్రారంభం

మల్యాల, ప్రభాత వార్త:
రాష్ట్రంలోని గొల్ల కురుమ యాదవ కులాల సమస్యల సాధనకై యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల మహా పాదయాత్ర కార్యక్రమాన్ని ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో ప్రారంభించారు. రాష్ట్ర బడ్జెట్‌లో యాదవ సంక్షేమానికి 3000 కోట్లు కేటాయించి ప్రత్యేకించి యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్ఎన్‌టి రిజర్వేషన్‌లో యాదవులకు తొలగింపు వల్ల జరిగిన అన్యాయాన్ని తిరిగి రిజర్వేషన్ సాధనకు మహా పాదయాత్రను చేపట్టినట్లు యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు తెలిపారు. తాము చేపట్టిన 33 జిల్లాల మహా పాదయాత్రతో ప్రభుత్వం స్పందించకుంటే కేసీఆర్ సొంత గ్రామం చింత మడక నుండి ప్రగతి భవన్ వరకు కూడా మహా పాదయాత్ర చేపడతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా యాదవుల హక్కుల పోరాట సమితి యూత్ విభాగం అధ్యక్షులు కొక్కెర మల్లేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు మల్లేష్ యాదవ్, నాయకులు భగవాన్, మల్లేష్, రాజు, అశోక్, తిరుపతి, సత్యం, శ్రీనన్న, గంగారెడ్డి యాదవ్ పాల్గొన్నారు.




## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు, ఎమ్మెల్సీ పాడి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:
జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాలపల్లె రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ గణపతి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్, జమ్మికుంట హమాలీ లేబర్ యూనియన్ అధ్యక్షులు ఒల్లాల శ్రీనివాస్ గౌడ్, మడిపల్లి గ్రామ మూగల పరుశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, వార్డు సభ్యులు బండి రవీందర్, ఎగ్గేటి కుమారస్వామి, రంజీత్, టిఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, రాజు, సారంగం, శ్రీధర్, రాములు, నాగరాజు, సాయికృష్ణ, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పంజాల ప్రవీణ్, మహమ్మద్ రహీం, మాట్ల రాకేష్, సాయిరాం, శ్రీనాథ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత బంధు పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోతుల లక్ష్మి వెంకట రాజంకు దళిత బంధు ద్వారా ట్రాక్టర్ స్పేర్ పార్ట్స్ దుకాణం మంజూరు కాగా ఆదివారం ఆ దుకాణాన్ని ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయగా దీనికి గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, ఎంపిటిసి లక్ష్మి భూమయ్య, మాజీ సర్పంచ్ సత్యనారయణ, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్టవేన రాజయ్య, విండో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యుడు రవీందర్ రెడ్డితో పాటు నాయకుడు నరేష్ రెడ్డి, ట్రాక్టర్ల యాజమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## దాసరి సంఘం జిల్లా అధ్యక్షునిగా దాస్యపు సత్యం

జమ్మికుంట, ప్రభాత వార్త:
కరీంనగర్ జిల్లా దాసరి సంఘం అధ్యక్షునిగా దాస్యం సత్యంను ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా దాసరి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైనా దాస్యపు సత్య నారాయణకి జమ్మికుంట మండల దాసరి సంఘం గౌర న్యాయ సలహాదారుడైన నక్క సత్యం ఇంటి యందు దాసరి సంఘం కుల సభ్యులు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన దాస్యపు సత్యంను పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో దాసరి సంఘం జమ్మికుంట ప్రధాన కార్యదర్శి వెంకట నర్సయ్య, నూతన అధ్యక్షులు తిరునహరి నరసింహ స్వామి, మంతెన శ్రీమన్నారాయణ, మత్స్యగిరి నరహరి, డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ షర్మిల వ్యాఖ్యలు అర్థరహితం

మల్యాల, ప్రభాత వార్త:



వైయస్ షర్మిల చేపట్టిన మహా ప్రస్థాన యాత్రలో టిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేపై అర్థరహితమైన వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు మల్యాల మండలం పోతారం సర్పంచ్ రాసమల్ల హరీష్ అన్నారు. షర్మిల పాదయాత్రలో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. నిత్యం ప్రజా సేవకు అంకితమై నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్ పై షర్మిల చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సేవకే అంకితమై నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం ఎమ్మెల్యే రవిశంకర్ పాటుపడుతున్నారన్నారు. అటువంటి నాయకుడి పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా సర్పంచ్ హరీష్ అన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెంకు చెందిన మాజీ



మున్సిపల్ కౌన్సిలర్ పోతుల లింగయ్య గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను మాజీ మార్కెట్ చైర్మన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బీట్ల కళావతి మోహన్, మాజీ కౌన్సిలర్ బోళ్ళ సుధాకర్ పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలలో బాల సభ

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో



ఆదివారం బాలసభతో పాటు తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా పాఠశాలలో ఉన్న సౌకర్యాలను వివరించి విద్యార్థులు చదువులో చూపిస్తున్న ప్రగతిని చర్చించారు. అనంతరం బాల సభలో విద్యార్థినీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి ఎలిగేటి లావణ్యతో పాటు ఉపాధ్యక్షులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సెస్ ఎన్నికల బరిలో ధర్న మల్లేశం...!

రుద్రంగి, ప్రభాతవార్త :
సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) ఎన్నికల నోటిఫికేషన్ ఇటీవల వెలువడిన సందర్భంగా చందుర్తి సెస్ డైరెక్టర్ బరిలో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ధర్న మల్లేశం ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా మల్లేశం పేర్కొన్నారు.

## ఇంటర్ అడ్మీషన్‌లకు చివరి అవకాశం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మీషన్‌లు పొందలేని విద్యార్థులకు చివరి అవకాశంగా ఈనెల 27 వరకు గడువు పెంచినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఎస్ఎస్‌సి ఉత్తీర్ణులైన ప్రభుత్వ,ప్రభుత్వరంగ, ప్రైవేటు కళాశాలలో రెగ్యూలర్ అడ్మీషన్ పొందక ఆగిపోయిన వారు అర్హులన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే జనరల్ కింద 4547, ఒకేషనల్ 832తో పాటు మొత్తంగా 5379 మంది అడ్మీషన్‌లు పొందారని పేర్కొన్నారు. గడువు పొడగింపు కారణంగా మరికొంత మంది అడ్మీషన్లు పొందే అవకాశం ఉందని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అమ్మవారి పుణ్యక్షేత్రంలో మూడు రోజుల పాటు దీక్ష-బిక్ష కార్యక్రమం



బాసర,ప్రభాతవార్త : బాసర శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి పుణ్యక్షేత్రంలో ప్రశాంత్ జోషి సిద్దాంతి, మంగి రాములు మహారాజ్ ఆధ్వర్యంలో మూడు రోజుల దీక్ష-బిక్ష కార్యక్రమము ప్రారంభించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వ్యాస మహర్షి ఆలయం నుండి ఊరేగింపుగా దీక్ష-బిక్ష స్థలం షేష శ్రీకేదారేశ్వర అన్నపూర్ణ మాత నిత్యాన్న సత్రం వరకు పాదయాత్రగా భక్తులు వెళ్లారు. సత్రంలో భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి సరస్వతి అమ్మవారి శ్లోకంతో పాటు కలశం, చెంబు, పసువు, కుంకుమ,జపమాల మంగళహారతి ఆసనం వివిధ పూజ ద్రవ్యములతో ప్రత్యేక పూజ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫై మిషన్ వితరణ

మంచిర్యాల, ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో ఈ రోజు గౌరవ సభ్యులు లయన్ కొత్త జయప్రకాశ్ రాణి కుమారుడు కోడలు, కొత్త శైలేష్ మధులికలక మొదటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని గోదావరి రోడ్‌లో గల ఏకలవ్య ఆశ్రమంలో 20 వేల రూపాయల విలువ గల వాటర్ ప్యూరిఫై మిషన్ అందజేశారు. తరువాత పిల్లలకు స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా లయన్ కొత్త జయప్రకాశ్‌కి లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల ద్వారా ధన్యవాదములు తెలియజేస్తూ వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ లయన్ కొత్త జయప్రకాశ్, అధ్యక్షులు దొంతుల ముఖేష్, జోన్ చైర్మన్ కొత్త సురేందర్, గౌరవ సభ్యులు లయన్ ముక్త శ్రీనివాస్, లయన్ ఎస్. దామోదర్ రావు, లయన్ గేడ బాపు, లయన్ గుండ శ్రీనివాస్, లయన్ ఎస్వీ మల్లారెడ్డి, ఏకలవ్యాశ్రమం సెక్రటరీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా లయన్స్ క్లబ్ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## టిఆర్ఎస్ పాలనలో మున్నూరు కాపులకు అన్యాయం

చందుర్తి, ప్రభాతవార్త : టిఆర్ఎస్ పాలనలో మున్నూరు కాపులకు అన్యాయం జరుగుతుందని మున్నూరుకాపు మండలశాఖ అధ్యక్షులు దారం చంద్రం, ప్రధాన కార్యదర్శి పొంచెట్టి రాకేష్ అన్నారు. ఆదివారం చందుర్తి మండల కేంద్రంలో జరిగిన మున్నూరుకాపు మండల సమావేశంలో వారు మాట్లాడుతూ వేములవాడ-రుద్రంగి మార్కెట్ కమిటీల్లో మున్నూరు కాపు కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు మండలశాఖ కోశాధికారి సారా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారి శేఖర్, నక్క గంగాధర్, కార్యదర్శిలు రామిడి మోహన్, ఐతం అంజయ్య, ఆది సత్తయ్య, పెరుక గంగరాజు, లక్క తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



ఆర్టీసిలో పనిచేస్తున్న సిబ్బంది విధిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని డీపో మేనేజర్ శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక డీపో ఆవరణలో ఆర్టీసి గ్రాండ్ హెల్త్ చాలెంజ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య పరీక్షలో పాల్గొని మాట్లాడారు. ఆర్టీసి ఉద్యోగులు, కార్మికులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ఈనెల 24 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆర్టీసి సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అంతకు ముందు ఈ వైద్య శిబిరాన్ని వైద్యుడు సత్యనారాయణ ప్రారంభించి కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ విశ్వనాథ్, ఎంఎస్ మధుసూదన్, ఉద్యోగులు, వైద్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబివి పాఠశాలలో బయోమెట్రిక్ ఆధార్ అప్‌డేట్ కేంద్రం ప్రారంభం



కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త : కాగజ్‌నగర్ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు బయోమెట్రిక్ ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు మండల విద్యాధికారి భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో 6 నుండి 14 ఏళ్లలోపు విద్యార్థులకు అన్ని పాఠశాలల వారిగా ఆధార్ అప్‌డేట్ చేస్తామని అన్నారు. ఈ ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని మండల విద్యాధికారి కార్యాలయం కాగజ్‌నగర్(ఎంఆర్‌సి)లోని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాడా ఎంట్రీ ఆపరేటర్ టి. మహేష్, జిల్లా కంప్యూటర్ బి.రాము, కేజీబీవీ ఎస్ఓ జ్యోతి పాల్గొన్నారు.

## 5 పుస్తకాల ఆవిష్కరణ

### జిల్లా సాహితీ సంరక్షణ సమితి మరియు సంగీత సాహిత్య సుధావాహిణి ఆధ్వర్యంలో ఆవిష్కరణ

మంచిర్యాల, ప్రభాతవార్త :



ఆదివారం రోజున సాయంత్రం 4 గంటలకు రెండు సంస్థలు ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట యోధులు పద్య కవి ముత్యబోయిన మలయశ్రీ 3 పుస్తకాలు బహుముఖ కళాకారులు డా॥ దాసరి శ్రీనాథ్‌గౌడ్ 2 పుస్తకాలు మొత్తం 5 పుస్తకాల కావ్య ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం మంచిర్యాల సరస్వతి శిశుమందిర్‌లో ఘనంగా ఆవిష్కరణ జరిగింది. ఇట్టి కార్యక్రమ సభాధ్యక్షులుగా దండనాయకుల వామన్‌రావు వహించగా ముఖ్య అతిథిగా మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్‌రావు విచ్చేసారు. జ్యోతిప్రజ్వలన తరువాత ముందుగా డా॥ దాసరి శ్రీనాథ్‌గౌడ్ వారి అమ్మవారికి పాదపూజ చేసి సన్మానించారు. అనంతరం దివ్యాంగుల శరణాలయానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన నడిపెల్లి దివాకర్‌రావుచే 5 పుస్తకాల ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వారి బాల్యం నుండి అనేక సాహిత్య కార్యక్రమాలంటే ఎంతో ఇష్టమని, మలయశ్రీ శ్రీనాథ్ సాహిత్య సేవ చేస్తున్నారని, ఇద్దరు కలిసి అర్ధశతక కావ్యాలు ఆవిష్కరించినారని తెలిపారు. మలయశ్రీ రచించిన కావ్యాలను బొల్లవరం జగన్మోహన్‌రావు సమీక్షించారు. భూపతి సంతోష్ శ్రీనాథ్‌గౌడ్ కావ్యాలను సమీక్షించారు. మలయశ్రీ రచించిన కావ్యం మల్లోజుల విఠల్‌రావు, శ్రీనాథ్‌గౌడ్ కావ్యాలను గొల్లపల్లి బ్రహ్మయ్య స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపగాని రవీందర్, ఐ.వి. సుబ్బాయమ్మ, పెద్ది భరత్, రూపాచారి పాల్గొన్నారు. తరువాత సమితి తరపున అందరిని సత్కరించడం జరిగింది.

# ఆదిలాబాద్ వార్త



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జిల్లా కేంద్రంలో వైభవంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ఫంక్షన్‌హాల్‌లో జిల్లా పరిషత్ పాఠశాలలో 1983-84 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. అప్పటి విద్యార్థులు ఒకేచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వారికి చదువు చెప్పిన గురువులను సన్మానించి రోజంతా ఉల్లాసంగా పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

### ఓని గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు

బాసర,ప్రభాతవార్త : నిర్మల్‌జిల్లా బాసర మండలం ఓని గ్రామానికి చెందిన కదం ఓం శివ(22),





అతని స్నేహితుడు రాథోడ్ జయరాజ్‌తో కలిసి గత వారం క్రితం హైదరాబాద్‌లోని కాప్రా పరిధిలోని సాకేత్ టవర్స్‌లో జరిగిన స్నేహితుడు మణిరత్నం వివాహానికి ఈనెల 11న హాజరైన తర్వాత ద్విచక్ర వాహనంపై తిరిగి వెళ్తుండగా ప్రమాదవశాత్తు రొడ్డు ప్రమాదం సంభవించింది. ఈ క్రమంలో రాథోడ్ జయరాజ్ అక్కడికక్కడే మృతిచెందగా కదం ఓం శివ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ మరణ వార్తతో ఓని గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు కుటుంభీకుల కథనం ప్రకారం, వివరాల ప్రకారం కదం లక్ష్మణ్-అర్చన దంపతులకు ఎకైక కుమారుడు ఓం శివ ఇంటర్ వరకు నిర్మల్‌లో విద్యాభ్యాసం, డిగ్రీ పై చదువుల కొరకు కరీంనగర్‌లో ఓ ప్రైవేటు కాలేజిలో చదువుకునే వారు శివ మరణ వార్త విని గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు జీర్ణించుకోలేక కన్నీరు మున్నీరుగా శోక సంద్రంలో మునిగారు..

## ఆదివాసి కళాకారుడికి ప్రసంసా పత్రం

జైనూర్,ప్రభాతవార్త :




మండలంలోని రాసిమెట్ట గ్రామానికి చెందిన మడావి రాజేశ్వర్, మడావి పవన్‌లకు ప్రశంసాపత్రం దక్కింది. బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని జార్ఖండ్ రాష్ట్రంలోని జంషద్‌పూర్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఆదివాసి చిత్రకళ ప్రదర్శనలో మడావి రాజేశ్వర్, మడావి పవన్‌లు ఆదివాసి జీవనశైలీ, ప్రకృతిపై ఇప్పపువ్వు పేయింట్ వేశారు. దీంతో వారికి స్టీల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రశంసా పత్రం అందించారు. ఆదివాసి చిత్రకళాకారుడికి ప్రశంసా పత్రం దక్కడంతో ఆదివాసి కళాకారులు మడావి రాజేశ్వర్, పవన్‌లను స్థానిక ఆదివాసులు అభినందనలు తెలిపారు.

## దళిత బంధు ఇవ్వాలని ప్రైవేటు టీచర్ వేడకోలు

### ఆవేదనను అర్థం చేసుకోరా

### 30 ఏళ్లుగా ప్రైవేటు టీచర్‌గా

### ఇళ్లు లేదు, స్థిరాస్తులు లేని నిరుపేదను

*ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :*

తాను చదువుకున్న నిరుపేద కుటంబానికి చెందిన వాడిని తనకు దళిత బంధు కేటాయించాలని కోరినా ఫలితం లేదని ములుగు మండలంలోని బరిగలపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి బాబు అనే ప్రైవేటు టీచర్ ఆవేదన చెందుతున్నారు. తాను ఎవరిని కలిసినా పట్టించుకోవడంలేదని చివరికి జిల్లా కలెక్టర్‌ను కలిసినప్పటికీ నా చేతిలో లేదని, అది రాజకీయ నాయకుల చేతిలో ఉందని అంటున్నారని తెలిపారు. నేను 30 సంవత్సరాలుగా ప్రైవేటు స్కూల్ టీచర్‌గా పనిచేస్తున్నానని, తనకు నివసించడానికి ఇల్లు లేదని, ఆస్తులు లేవని, ఇప్పటి వరకు అద్దె ఇంటిలోనే నివసిస్తున్నానని తెలిపారు. తాను ఇప్పటి వరకు ఎలాంటి ప్రభుత్వ పథకాలను తీసుకోలేదని ఆయన వివరించారు. తాను డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం ప్రజాప్రతినిధుల దగ్గరకు వెళ్తే అది కేవలం పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులకు, పార్టీ జెండాలు మోస్తున్న సీనియర్ నాయకులకు మాత్రమేనని అంటున్నారని తెలిపారు. లేదంటే రూ. 2 లక్షలు ఇచ్చిన వారికి ఇస్తామని పేర్కొంటున్నారని నిస్సిగ్గుగా తెలుపుతున్నారని బాబు పేర్కొన్నారు. ఇప్పటి వరకు నేను రాష్ట్ర ముఖ్యమంత్రికి రెండు సార్లు తెలిపాను అయినప్పటికీ ఎలాంటి స్పందన లేదని అన్నారు. మాలాంటి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందవా ? అందనివ్వరా ? మేము ఓటు వేయమా ? కరోనా సమయంలో ఉపాధ్యాయ వృత్తిని మరిచిపోయి మనసు చంపుకొని రోడ్ల వెంట మాస్కులు, శానిటైజర్లు అమ్ముకొని జీవనం సాగించామని వివరించారు. మరికొంత మంది ప్రైవేటు ఉపాధ్యాయులు కూలీనాలీ చేసుకొని కుటుంబాన్ని పోషించుకున్నారని, మా పరిస్థితిని చూసి రాష్ట్ర ప్రభుత్వం 2 వేల రూపాయలు, 25 కిలోల బియ్యం ఇచ్చారని ఆయన తెలిపారు. తనకు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు దయతలచి దళిత బంధు ఇప్పించాలని ప్రైవేటు స్కూల్ టీచర్ నాగెల్లి బాబు కోరారు.

## ఈ భవనాలకు మోక్షం ఎప్పుడో ....?

**-అదనపు గదులు లేక కళాశాల బాలికల అవస్థలు**

**-ఒకే భవనంలో విద్యాబోధన హస్టల్ నిర్వహణ**

**-పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఐటిడిఏ అధికారులు**

**-లక్షలతో నిర్మించి భవనాలను లక్షణంగా వదిలేశారు**

**-మండల కేంద్రంలో ఇలా ఉంటే మారుమూల పాఠశాలలు ఎలా ఉంటాయో ..?**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఆశ్రమ పాఠశాలలో అదనపు గదుల కోసం తాడ్వాయిలో నిర్మించి అసంపూర్తిగా వదిలేసిన భవనాలు పనుల ఉద్దంతం ఇది. ఈ భవనాల నిర్మాణాలకు మోక్షం ఎప్పుడోనని గిరిజన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా బాలికల కళాశాలకు దోహదపడిన హస్టల్ భవనాన్ని మరమ్మత్తులు చేయకుండా గాలికి వదిలెను. ఈ పనులు అసంపూర్తిగా ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. భవనం చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచి, పైకప్పు శిథిలావస్థకు వచ్చి సిమెంట్ పెళ్ళలు రాలి పడుతున్నాయి. ఆదివాసీ బాలికల కళాశాలకు హస్టల్ భవనం లేకపోవడంతో విద్యాభోధన చేసే భవనంలోనే హస్టల్‌ను నిర్వహిస్తున్నారు. ఏడాది కాలంగా అదనపు గదుల కొరత మూలంగా అవస్థలు పడుతున్నారు. ఐటిడిఏ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇంటర్ మొదటి, రెండు సంవత్సరాల బాలికలు పడే అవస్థలు అన్ని, ఇన్ని కాదని వాపోతున్నారు. విద్యాప్రగతిలో కళాశాల బాలికలు ఎంతో ప్రతిభావంతులుగా ఎదుగుతున్నారని ప్రజాప్రతినిదులు అంటున్నారు. అక్టోబర్‌లో ఐటిడిఏ పీవో కళాశాలను సందర్శించగా సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్ళామని అన్నారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను తాడ్వాయిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్ళి రాయాల్సి వస్తుందని అంటున్నారు. హస్టల్ వసతికి పక్కన గల భవనాన్ని మరమ్మత్తులు చేయించి మరుగుదొడ్ల మరమ్మత్తు, కరెంటు సౌకర్యం, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు. ఐటిడిఏ పరిధిలో నెలకొల్పిన వేరే గ్రామాల కళాశాలలకు ఇలాంటి దుస్థితి ఏర్పడలేదంటున్నారు. మండల కేంద్రంలోని భవనాలు ఇలా ఉంటే మారుమూల గ్రామా లలోని పాఠశాల భవనాలు ఇంకా ఎలా ఉంటాయోనని ప్రశ్నిస్తున్నారు.



## అధ్వానంగా మారిన హైవే రోడ్డు

**-రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా కందకాలు**

**-ఒకవైపున ఇసుక లారీలు .. మరోవైపున గుంతలు**

**-రోడ్డుపై నడవాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకోవాల్సిందే..**

**-సంబంధిత శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు**

**-తాడ్వాయిలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పడిన గుంతలు**

**-రోడ్ల పనులకు కోట్లు వెచ్చించినా లక్షం నెరవేరలేదు**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

తాడ్వాయి – పసరా వరకు గల హైవే రోడ్డు అధ్వానంగా మారింది. మండల కేంద్రంలో గల తాడ్వాయిలోని చింతలమోరి నుండి తాడ్వాయి ఊరి చివరి వరకు రోడ్డుకు ఇరువైపులా కందకాలు ఏర్పడ్డాయి. ప్రయాణికులు నడవలేని విధంగా ప్రమాదకరంగా మారాయి. నిత్యం రోడ్డుపై గ్రామస్తులు ప్రయాణికుల రద్దీతో నెలకొంటుంది. ప్రధాన రహదారి అయినందున వందలాది ఇసుక లారీలు వెళ్తుండగా మరోవైపున ఆర్టీసీ బస్సులు చిన్న చిన్న వాహనాలు వెళ్తున్నాయి. మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చిన గ్రామస్తులు రోడ్డుదాటాలంటేనే ప్రమాదాలు జరిగే విధంగా ఉండడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్ళాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆశ్రమ పాఠశాల నుండి కెనరా బ్యాంకు వరకు రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున కందకాలు ఏర్పడ్డాయి. అదేవిధంగా చింతలమోరి నుండి హరితహోటల్ వరకు ఏర్పడిన కందకాలతో వాహనాలు బోల్తా పడి తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణికులు రోడ్డు దాటాలంటేనే వాహనాలు ఎదురుగా రావడంతో రోడ్డు దిగుతున్న సమయంలో కందకాలు పడి కాళ్ళు, చేతులు ఇరిగి గాయాలు అవుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలాకాలంగా ఈ కందకాలను పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు చూసినప్పటికి కందకాలు పూడ్చకుండా వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపుల గల కందకాలను మరమ్మత్తులు చేసేందుకు ప్రభుత్వం ప్రతి ఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అయినప్పటికి పనులు చేపట్టిన కంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేయడంతో భారీ వర్షాలకు మట్టంతా కొట్టకుపోయి కందకాలు ఏర్పడుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టర్‌లతో కుమ్మక్కై రోడ్డు పనులను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.





## బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు

### నేడు బహుమతుల ప్రదానం

### డిడబ్ల్యుఓ ఇ. ప్రేమలత

*ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :*

బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా ములుగు జిల్లాలోని 9 మండలాలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ఇ. ప్రేమలత తెలిపారు. ఈ వారం 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు పాఠశాల విద్యార్థులకు బాలల హక్కులు, బాలలకు సంబందించిన పలు విషయాలపై వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, కిషోర బాలికలకు, మహిళలకు రంగోలి పోటీలను నిర్వహించడం జరగిందని ఆమె పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన నాన్ ఏజెన్సీ విజేతలకు ఈ నెల 21 న ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని ఆమె తెలిపారు. అలాగే ఏజెన్సీ మండలాల విజేతలకు ఐటిడిఏ పీఓ అంకిత్ చేతుల మీదుగా ఏటూరునాగారం ఐటిడిఏలో బహుమతులు ఇస్తారని ఆమె పేర్కొన్నారు.

## పదోన్నతి పొందిన ఏఎన్ఎంకు సన్మానం

*వెంకటాపూర్, నవంబర్ 20, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో 15 ఏళ్లగా ఏఎన్ఎంగా పనిచేసి పదోన్నతిపై స్టాఫ్ నర్స్‌గా వెళుతున్న ఏఎన్ఎం జ్యోతిని అడవిరంగాపురం సర్పంచ్ మేకల మహేందర్ ఆదివారం ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతి మేడం ఈ ప్రాంత ప్రజలకు నిరంతం అందుబాటులో ఉంటూ సేవలందించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. చందన, పంచాయతీ కార్యదర్శి గడల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బాషబోయిన శ్రీలత జ్ఞానేందర్, పిహెచ్ఎన్ పి. శోభ, ఏఎన్ఎం శోభారాణి, ఆశాలు పూర్ణ, లలిత, శ్రీమతి, మాధవి, అంగన్‌వాడీలు మంజుల, దివ్య, అన్నపూర్ణ పాల్గొన్నారు.

## రూపుదిద్దుకుంటున్న గ్రామీణ గ్రంథాలయం

*వెంకటాపూర్, నవంబర్ 20, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని గ్రామీణ గ్రంథాలయం రూపుదిద్దుకుంటుంది. గతంలో గ్రామానికి చెందిన విద్యావంతులు, ప్రజాప్రతినిధులు, మేధావులు స్వచ్ఛందంగా గ్రంథాలయం ఏర్పాటు చేసుకొని సుమారు 15 ఏళ్ల నిర్వహించారు. అనివార్య కారణాల వలన గత కొద్ది సంవత్సరాలుగా గ్రంథాలయం మూతపడింది. దీనితో గ్రామానికి చెందిన యువకులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసుకొని తిరిగి గ్రంథాలయం పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పాత భవనాన్ని రిపేర్లు చేస్తున్నారు. వీలైనంత త్వరగా గ్రంథాలయాన్ని ప్రారంభించేందుకు కమిటీ సభ్యులు మంచి లక్ష్యంతో ముందుకు పోతున్నారు.




## సెక్యూరిటీగార్డుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రాము

*కేసముద్రం, నవంబర్ 20, ప్రభాతవార్త*

సెక్యూరిటీ గార్డుల ఔట్‌సోర్సింగ్ సిబ్బంది రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం వ్యవసాయమార్కెట్‌లో సెక్యూరిటీగార్డుగా పని చేస్తున్న ఇంటికన్నె గ్రామానికి చెందిన పెదగాని రాము నియామకమయ్యారు. ఈ సందర్భగా రామును మార్కెట్‌కమిటీ ఛైర్మన్ మర్రి నారాయణరావు ఆదివారం ఘనంగా సన్మానించారు. కాగా తనను రాష్ట్ర కమిటి కార్యదర్శిగా ఎన్నుకునేందుకు సహకరించిన వారందరికీ రాము కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవిలో చిన్నా.. సేవాగుణంలో మిన్నా..

## ఘనంగా వాసవిమాత శోభాయాత్ర..

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు20 ప్రభాతవార్త :

మండలంలోని శివునిపల్లి గ్రామంలోని జయగార్డెన్‌లో నిర్వహిస్తున్న ఆర్యవైశ్య కులదేవత వాసవి కన్యకాపరమేశ్వరి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహంతో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్ర ఉదయం 8గంటలకు స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో బస్టాండ్ వద్దనుంచి ప్రారంభమై కోలాట నృతానయలతో శివునిపల్లి గ్రామ వరకు ఘనంగా కొనసాగింది. ఈ



యాత్రలో మహిళలు కలశాలు పట్టుకుని పసుపురంగు చీరలు ధరించి వాసవిమాత విగ్రహాన్ని ఊరేగించారు. పురుషులు పంచకట్టుతో సంప్రదాయంగా ఊరేగింపులో పాల్గొన్నారు. అదేవిధంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 1గంటల తరువాత దాతలు బొల్లం మాణిక్యం, బొల్లంబాబూ ధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, జొన్నల రాజేశ్వర్, పార్శి హనుమంతరావు, నాగబండి వెంకట్రామనర్సయ్య, పాలకుర్తి సోమశేఖర్, పార్శి కృష్ణరావు, నిర్వాహకులు జిల్లా రాములు, యాద శ్రీనివాస్, గోలి ప్రశాంత్, కూరెల్లి సౌభాగ్యం, భక్తులు పాల్గొన్నారు.

## ఇంటింటిపై ముదిరాజు మహాసభ జెండా ఎగరాలి

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు20 ప్రభాతవార్త :

స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని సముద్రాల గ్రామంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఎలబోయిన ఉప్పలయ్య అధ్యక్షతన ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం అలాగే ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం గోడపత్రిక ఆవిష్కరణ సమావేశం నిర్వహించారు. ఆదివారంజరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులు ముదిరాజ్ మహాసభ స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 21న సోమవారం రోజున ప్రతీ గ్రామంలో మత్స్యకార్మికులందరి ఇళ్లపై తెలంగాణ



ముదిరాజ్ మహాసభ జెండా ఎగురవేసి ముదిరాజుల ఐక్యతను చాటాలని తెలిపారు. ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీ ఏ కు మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నీల సాంబయ్య, కట్ల యాదగిరి, పెదరబోయిన వెంకటేశ్వర్లు. నక్క అంజయ్య, ఎలబోయిన చంద్రయ్య, యాదగిరి, పరుశరాములు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జఫర్‌గడ్, నవంబరు20 ప్రభాతవార్త :

జఫర్‌గడ్ మండలంలోని ఉప్పుగల్ నుంచి కూనూరు వద్ద గల వాగునుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ బి.మాధవ్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఎక్కడ కూడా అక్రమంగా ఇసుక రవాణా చేసినా చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు20 ప్రభాతవార్త :

ఒక చిన్నపదవి ఉంటేచాలు హై ఫై మెయింటెన్‌చేస్తూ ప్రజలను బురిడి కొట్టిస్తూ లగ్జరి లైఫ్ అనుభవించే వాళ్లు ఉన్నటువంటి ఈ రోజుల్లో ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి కడుపేదరికంలో జీవించి జీవనోపాధికి సెలూన్‌షాపును నడుపుకుంటు ఇండిపెండెంట్‌గా పోటీచేసి ఒక వార్డు సభ్యునిగా ఎన్నికై తనకున్నంతలో నిరుపేదలకు బియ్యం, ఆర్థికసాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతు అందరికి ఆదర్శంగా నిలస్తున్నాడు జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి చెందిన కొలిపాక వేణు.

**-అమ్మ, అన్నల స్ఫూర్తితో రాజకీయాలకు..:**

చదివింది ఇంటర్ అయినప్పటికీ విద్యార్థి దశనుంచే కులవృత్తి చేసుకుంటూ పెళ్లిళ్లకు బ్యాండ్‌మేళం వాయించడానికి కూలికి వెళ్లేవాడు. రాజకీయాలకు రావాలనే తపన తనలో ఎంతగానో ఉండేది. తన తల్లి అహల్య టీడీపీ ప్రభుత్వ హయాంలో మహిళ సంఘాల లీడర్‌గా పనిచేస్తున్న క్రమంలో అన్న వార్డు సభ్యునిగా, ఎంపీటీసీగా పోటీచేసి ఓడిపోయాడు. అప్పటి నుంచి అన్న ఓడిపోయిన వార్డులోనే తాను గెలువాలనే కసితో వేణు అమ్మను, అన్నను స్ఫూర్తిగా తీసుకుని 2014లో రాజకీయాలలో చేరి చురుగ్గా పాల్గొంటూ తన వార్డులోనే సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాడు.

**-ఎమ్మెల్యే రాజయ్యను ఆదర్శంగా తీసుకుని..:**

2019లో జరిగిన సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీచేసి కులసంఘం, వార్డు ప్రజల సహకారంతో ఆరవ వార్డు సభ్యునిగా గెలుపొందాడు. ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను ఆదర్శంగా తీసుకుని టీఆర్ఎస్‌పార్టీలో చేరాడు. వార్డుసభ్యునిగానే కాకుండా నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నికైన నాటినుంచి నేటివరకు పలుసేవాకార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. తన వార్డులోనే కాకుండా ఇతర వార్డులలో అలాగే నాయీ బ్రాహ్మణ సంఘంలో ఎవరు మృతిచెందిన తనకు ఉన్నంతలో ఉడుత సాయంగా మృతుల కుటుంబాలకు 50కేజీల బియ్యంతోపాటు కొంత ఆర్థికసాయం చేస్తూ వేణు మానవత్వాన్ని చాటుతున్నాడు. స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ సహకారంతో తన వార్డులో పలు అభివృద్ధి పనుల ను చేశాడు. వార్డు ప్రజలు సహకరిస్తే ఎమ్మెల్యే రాజయ్య, సర్పంచ్ సురేష్ కుమార్ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతానని వేణు తెలిపారు. వేణు సేవాగుణాన్ని వార్డు ప్రజలు, కులసంఘం వారు అభినందిస్తున్నారు.



**- సేవచేయాలనే రాజకీయ ప్రవేశం..: కొలిపాక వేణు**

నేను నిరుపేద కుటుంబం నుంచి వచ్చాను. నిరుపేదల కష్టసుఖాలు నాకు తెలుసు. కావున వారికి సేవచేయాలనే తలంపుతో రాజకీయాలకు వచ్చిఅందరి ఆశీర్వాదంతోనే వార్డుసభ్యునిగా ఎన్నికయ్యాను. వార్డు ప్రజలకు, కులసంఘం వారికి ఈసందర్భంగా రుణపడి ఉంటా.







## గ్రామసభ తీర్మానం మేరకే పథకాలు అందచేయాలి

జఫర్‌గడ్, నవంబరు20 ప్రభాతవార్త :

మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గార్లపాటి నీరజరెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభకు ముఖ్య అతిథిగా పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, వార్డుసభ్యులు, గ్రామంలోని యువకులు, ప్రజలు అధిక ంసఖ్యలో పాల్గొని ఏకగ్రీవంగా తీర్మానం చేపట్టారు. ఓబులాపూర్ గ్రామానికి సంబంధించిన దళితబంధు గాని డబుల్‌బెడ్‌రూం ఇండ్లుగానీ ఏవైనా ఇతర ప్రభుత్వ పథకాలు గాని లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఓబులాపూర్ గ్రామంలోని గ్రామసభలో తీర్మానం చేసిన లబ్ధిదారులకు లబ్ధి చేకూరాలని గ్రామానికి సంబంధించిన ఇతర లిస్టులు వచ్చినా ఆమోదించకుండా గ్రామసభలో గ్రామ ప్రజల సమక్షంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు మంజూరు చేయుటకు పై అధికారులను కోరేందుకు సర్పంచ్ అధికారమిస్తూ గ్రామసభకు హాజరైన గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించారు. ఈ తీర్మానం ప్రకారం ప్రభుత్వ పథకాలు మంజూరు చేయకపోతే ప్రజలచేత ఎన్నుకోబడిన సర్పంచ్ గార్లపాటి నీరజరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, ఎంపీటీసీ మొగులగాని చంద్రయ్య, ఉపసర్పంచ్ కన్నబోయిన కుమారస్వామి, వార్డుసభ్యులు పచ్చిమట్ల యాదగిరి, మొగులగాని రమనీల, గొలుసుల పద్మ, కౌటం కట్టమాలు, చీపురు వెంకటస్వామి, చిన్నపాక కాంతమ్మ, లింగంపల్లి వానమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ శంకర్‌నాయక్ అందరూ రాజీనామా చేయాలని గ్రామసభకు హాజరైన ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానం చేపట్టారు.



## కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఎస్సీవర్గీకరణ సాధించుకుంటాం

పాలకుర్తి, నవంబరు20 ప్రభాతవార్త :

కేంద్రంలోని ప్రభుత్వం మెడలు వంచి ఎస్సీవర్గీకరణను సాధించుకుంటామని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయాలని టీఎంపీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గారె వెంకటేశ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ఛలో ఢిల్లీ డిసెంబరు 8న జంతర్‌మంతర్ వద్ద మాదిగల మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని అన్నారు. డిసెంబర్ 8న మాదిగల మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సాంబయ్య,యాకయ్య రామన్న ఐలయ్య, సైదులు, వెంకటసాయిలు, సందీప్‌రవి, జోసెఫ్, వెంకన్న, సంపత్, శ్రీనివాస్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు



# సాంస్కృతిక కళాకారులు పాటలకే పరిమితం కావద్దు

### - ప్రజా హక్కుల సాధన కోసం ఉద్యమించాలి
### - అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య ముగింపు సభలో తిరుమల రావు

*మహబూబాబాద్, నవంబర్ 20, ప్రభాతవార్త:*

భూమి కోసం, భుక్తి కోసం శ్రామికుల హక్కుల కోసం అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య ఉద్యమాల బాట పట్టాలని పాటలకే పరిమితం కాకుండా హక్కుల సాధన కోసం శ్రమించాలని ప్రొ॥ జయధీర్ తిరుమల రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవనంలోఅరుణోదయ సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర 6వ మహాసభలు ముగింపు సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సమాజంలో కళల ద్వారానే ప్రజలను చైతన్యపరచాలని, సాంస్కృతిక కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కులానికి పునాదులను పెకిలి వేయాలని ప్రనజలను దోచుకొని దోపిడి చేస్తున్న పాలకులపై తిరగబడాలన్నారు. సాంస్కృతిక విప్లవంతో మనమందరము భాగస్వాములు కావాలని సాంస్కృతిక చరిత్ర నిర్మాణం చేయడం కోసం కంకణ బద్దులై ముందుకు పోవాలని కోరారు. కేంద్రంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురాగా సంవత్సరం కాలంలో ఉద్యమాలు చేపట్టగా విరమించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు చింత రమేష్, రాజశేఖర్, దాసన్న, ఉదయ్ గిరి, సైదులు, చిరంజీవి, రాజన్న, మల్లయ్య, బానోత్ కిషన్, శ్రీకాంత్, అబ్దుల్, పివోడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆవునూరి మధు, ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, బండారు ఐలయ్య, పెనుక వెంకన్న, సక్రు, హలావత్ లింగ్యానాయక్, ఎస్‌కె. బాబు, ఆలకుంట్ల సాయిలు, పాల్గొన్నారు.



# మానకొండూర్ ఎమ్మెల్యే సాంస్కృతిక చైర్మన్ రసమయి బాలకిషన్‌పై దాడి చెయ్యడం సిగ్గు చేటు

### - సినీ గేయ రచయిత గిద్దె రాం నర్సయ్య

*తొర్రూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాధనలో స్వరాష్ట్రం కోసం పోరాటం చేసి మొదటి సారిగా ఎమ్మెల్యేగా గెలుపొంది పాటను అసెంబ్లీలో వినిపించిన గాయకుడు, ప్రజా నాయకుడు మానకొండూర్ ఎమ్మెల్యే సాంస్కృతిక చైర్మన్ రసమయి బాలకిషన్‌పై దాడిచేయడం సిగ్గు చేటు అని సినీ గేయ రచయిత గిద్దె రాం నర్సయ్య అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో



ఆయన మాట్లాడుతూ ఒక కళాకారుడు దళితుడు ఉన్నత స్థాయిలో ఉండడం చూసి ఓర్వలేని దద్దమ్మలే ఈ అరాచకానికి ఒడిగట్టిన దుర్మార్గులను వెంటనే శిక్షించాలని కోరారు. అనంతరం రసమయి బాలకిషన్‌పై జరిగిన దాడిని అమానుషంగా భివిస్తూ వారికి మా పూర్తి మద్దతు తెలియచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్య, ఐలేష్, సత్యనారాయణ, యుగేందర్, కుమార స్వామి, రవీందర్, యాదయ్య, జిల్లా కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుకూలీ సంఘం మహాసభలను జయప్రదం చేయాలి

*మరిపెడ, నవంబర్ 20, ప్రభాతవార్త:*

తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



కందాల రమేష్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29 తేదీలలో నల్గొండ జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై మహాసభలను నిర్వహిస్తున్నారు. జిల్లా నలుమూలల నుండి అత్యధికంగా రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె. మౌలానా, బద్య, లింగయ్య, రమేష్, వీరన్న, అశోక్, శంకర్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### - సొసైటీ బ్యాంకు చైర్మన్ సంపెట రాములు

*నర్సింహులపేట, నవంబర్ 20, ప్రభాతవార్త:*

రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని సహకార సంఘం సొసైటీ బ్యాంకు చైర్మన్ సంపెట



రాములు గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని నర్సింహులపేట, పెద్ద నాగారం గ్రామాలలో సొసైటీ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు పంట పెట్టుబడి సహాయం, పండించిన పంటకు మద్దతు ధర, రైతు అకాలంగా మరణిస్తే ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు. పంట భీమా, ఉచితవిద్యుత్ రైతులకు అన్ని వసతులు కల్పించి రైతు పక్షపాతి కేసీఆర్ ప్రభుత్వమన్నారు. రైతు పంటను మధ్యదళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని, కాంటాలైన వారం రోజులలో వారి ఖాతాల్లో నగదును జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టేకుల యాదగిరి రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ బొబ్బ సంజీవ రెడ్డి, నాయకులు వేముల విజయ్, గౌని భిక్షం, రవీందర్ రెడ్డి, గోపా నాయక్, ప్రభాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ కర్ల నాగన్న, రామిరెడ్డి, జగదీష్, వంశీ నాయక్, ఆర్ఐ సైదులు, సొసైటీ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్యవైశ్యుల కార్తిక వనసమారాధన

*గార్ల, నవంబర్20 ప్రభాతవార్త:*

మండల ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో మండల పరిధిలోని ఆర్యవైశ్యులు ప్రతి యేటా లాగానే కార్తికమాసాన్ని పురష్కరించుకొని ఆదివారం మర్రిగూడెం సమీపంలోని శ్రీభూదేవి శ్రీదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో ఆర్యవైశ్య కుటుంబాలు చిన్నపెద్దా ఆత్మీయంగా కలుసుకొని సహపంక్తి భోజనాలు చేసి వనసమారాధన ఆత్మీయంగా ఘనంగా నిర్వహించారు. తొలుత సంఘం సభ్యులు ఉసిరిచెట్టుకు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారి ఆలయ కళ్యాణ మండపంలో 16జంటలు పీటల మీదకూర్చొని శ్రీసత్యనారాయణ స్వామికి భక్తిశ్రద్దలతో వ్రతం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం అద్యక్షులు అత్తులూరి సత్యనారాయణ మాట్లాడుతు వ్యాపారం, తదితర సమస్యలతో ఉరుకులు పరుగుల జీవితంలో యేడాదికి ఒక్కరోజు అన్నికుటుంబాలు కలిసి ఇష్టసహపంక్తి భోజనం చేయాలనే సదుద్దేశ్యంతో గత26 సంవత్సరాలుగా ప్రతియేటా కార్తిక మాసంలో సంఘం ఆద్వర్యంలో కార్తికవన భోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగా స్వామివారి ఆలయ ఆవరణంలో అందరం ఆత్మీయంగా కలుసుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం, శ్రీసత్యనారాయణ స్వామికి వ్రతం నిర్వహించి ప్రసాదాలు స్వీకరించడం జరిగిందని పెర్కొన్నారు. అన్నికుటుంబాలు ఆత్మీయంగా పలకరించుకొని మంచిచెడులు బాధలు, సంతోషాలను పంచుకొని సంబురాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు పెద్దలకు శాలువాలతో ఆత్మీయంగా సన్మానం బహుకరణాలు ఇచ్చి గౌరవించి అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, రాంబాబు, ప్రధాన కార్యదర్శి కనకశేఖరం, శ్రీనివాస్, శ్రీనివాస్‌గుప్త, పుల్లఖండం వేణుమాధవ్ దంపతులు, అత్తులూరి భాస్కర్ దంపతులు, అత్తులూరి సత్యనారాయణ రమాదేవి, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, సుధర్శన్‌రావు దంపతులు, సతీష్ దంపతులు, విద్యాసాగర్ దంపతులు, కొదుమూరి రాకేష్ దంపతులు, మిట్టపల్లికామేష్ దంపతులు, పబ్బిశెట్టి రంగారావు దంపతులు, అత్తులూరి భాస్కర్ దంపతులు, పిల్లలు, పెద్దలు, తదితరులున్నారు.



# పాలకుర్తిలో సమర్ధవంతమైన అభ్యర్ధిని ఎంపిక చేయాలి

### - పిసిసి అధ్యక్షులను కోరిన నాయకులు

*పెదవంగర, నవంబర్ 20, ప్రభాతవార్త:*

పాలకుర్తి నియోజకవర్గంలో గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజలలో బలంగా ఉందని ఇలాంటి సమయంలో నియోజక వర్గంలో సమర్ధవంతమైన అభ్యర్థిని నియమించాలని ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు హైద్రాబాద్‌లోని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎదురించే నాయకుడిని ఎంపిక చేస్తే గెలుపు సాధ్యమవుతుందని కోరడం జరిగిందని తెలిపారు. కలిసిన వారిలో వివిధ మండలాల అధ్యక్షులు జక్కుల రాంరెడ్డి, ముద్దసాని సురేష్, మచ్చర్ల ప్రభాకర్, సురేష్ నాయక్, పెద్ద కృష్ణమూర్తి, గిరిగాని కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూం కాలనీ నూతన కమిటీ ఎన్నిక

*మరిపెడ, నవంబర్ 20, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీ శివారులో ఉన్న 40 ప్రభుత్వ డబుల్ బెడ్‌రూం కాలనీలో 5వ వార్డు కౌన్సిలర్ గౌరవాధ్యక్షులు పానుగోతు సుజాత వెంకన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు సయ్యద్ లతీఫ్, ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీరాములు రాములు, కోశాధికారి గంధశిరి యాదగిరి, సహాయ కార్యదర్శులు బోడ నాగేందర్, వెంకన్న, రెడ్యాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లతీఫ్ మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే రెడ్యానాయక్, గుడిపుడి నవీన్‌రావు సహాయ సహకారంతో కాలనీ వాసుల అండదండలతో నా వంతు కృషి చేస్తానన్నారు.



# ప్రభుత్వం బాలల హక్కుల సంరక్షణకై ఎంతో కృషి

మొదటి పేజీ తరువాయి...

జగిత్యాల జిల్లాలోని మినీ స్టేడియంలో ఆదివారం అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం నవంబర్ 20 పురస్కరించుకొని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్థానిక బిసి హాస్టల్,ఆనంద నిలయం పిల్లలతో ర్యాలీ నిర్వహించి పిల్లలందరికీ బాలల హక్కుల శుభాకాంక్షలు తెలియజేశారు. తర్వాత సంతకాల సేకరణ చేయడం జరిగింది.చైల్డ్‌లైన్ 1098 చైల్డ్ లైన్ సే దోస్తీ బ్యాండ్ ప్రజా ప్రతినిధులకు అధికారులకు కట్టించడం,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 స్టాల్‌ను సందర్శించడం జరిగింది.మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు వారి హక్కులకు భంగం వాటిల్లినట్లయితే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కాల్‌చేసి తెలియజేయగలరని కోరారు.పిల్లల హక్కులకు,వారి సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు.జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ,సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి జరుగుతుందని చెప్పడం జరిగింది.జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ 1089 నవంబర్ 20న జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానం మేరకు 54 ఆర్టికల్స్‌ను రూపొందించడం జరిగింది.అందులో ప్రధానంగా 4 హక్కులను వర్గీకరించారు. 1.జీవించే హక్కు, 2.రక్షణ హక్కు, 3.అభివృద్ధి చెందే హక్కు, 4. భాగ స్వామ్యపు హక్కు గురించి వివరించారు.వాటి అమలుపై ప్రతి ఒక్కరికి బాధ్యత ఉందని తెలిపారు.జిల్లా శిశు మహిళ అభివృద్ధి శాఖ సంక్షేమ శాఖ అధికారి



డా.బోనగిరి నరేష్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ,18 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఎలాంటి ఆపద ఉన్న చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కొప్పుల ఈశ్వర్,జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్,జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ జి.రవి,తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి. భక్తులు మొక్కులు తీర్చుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం ముందు కార్తీక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలను చాటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ధాన్యన్ని మిల్లర్లు త్వరతగతిన అన్‌లోడింగ్ చేసుకోవాలి

**- జిల్లా అధనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లుకు వచ్చే ధాన్యం లారిలను త్వరతగతిన అన్‌లోడింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు.అదివారం ధాన్యం అన్‌లోడింగ్ వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మిల్లర్లు అన్‌లోడింగ్ ఆలస్యం చేసున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలస్యం చేస్తున్న మిల్లర్లుకు షోకాజ్ నోటిసులు జారి చేసి వివరణ అడిగామన్నారు. రైస్ మిల్లులు త్వరితగతిన డౌన్ లోడింగ్ ఉద్దేశ్య పూర్వకంగా అలస్యం చేస్తే రైస్‌మిల్లులను బ్లాక్ లిస్టులో పెడుతుమని హెచరించారు.మిల్లర్లు రైతులను తరుగు తాలు పేరుతో ధాన్యం కోతలు విధించవద్దన్నారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యన్ని తెచ్చే రైతులు తాలు, గింజలు, పోల్లు లేకుండా తీసుకురావాలని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.తేమ తప్పనిసరిగా 17శాతంలోపు ఉంటే రైతుల నుంచి మొత్తం ధాన్యం సేకరిస్తామని రైతులు నాణ్యత ప్రమాణాలు ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తేవాలని అన్నారు.

## కుంగ్‌పూలో సిరిసిల్ల విద్యార్థులకు గోల్డ్ మోడల్



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** కరాటే ఆకాడమీ అధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి కుంగ్ పూ పోటిలో రాజన్న జిల్లా విద్యార్థులకు గోల్డ్ మోడల్, వెండి, కాంస్య పథలకాలను సాధించారు.అదివారం హైదరాబాద్‌లో సూరారంలో విఐపి గారెన్డ్ జరిగిన జాతీయ స్థాయి కుంగ్‌పూలో సిరిసిల్ల నలుగురు విద్యార్థులు బంగారు వెండి,కాంస్య, పథకాలను సాధించారని కుంగ్‌పూ మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు. కుంగ్ పూ ఆకాడామి ఫౌండర్ గ్రాండ్ మాస్టర్ హమిద్ వీరిని అభినందించారు.

# ప్రతి ఇల్లాలు కోరుకునేది మంచి భర్త, మంచి ఇల్లు

**- వెంచర్ ప్రారంభోత్సవంలో సినీనటి ఇంద్రజ**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** ప్రతి ఇల్లాలు కోరుకునేది రెండు ఉంటాయని, వాటిలో మొదటిది మంచి భర్త అని, రెండవది మంచి ఇల్లు అని సినీ హీరోయిన్ ఇంద్రజ అన్నారు. సినీనటి ఇంద్రజ ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపూర్ రోడ్‌లో 10 ఎకరాల విస్తీర్ణంలో లక్ష్మి గణపతి కన్స్ట్రక్షన్స్ వారి ఆధ్వర్యంలో ఆదిత్య గ్రీన్ హోమ్స్ పేరిట నెలకొల్పిన వెంచర్ ను జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. అనంతరం ఇంద్రజ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇల్లాలుకు సొంతింటి కల అనేది నేరవేరడం కోసం ఆదిత్య గ్రీన్ హోమ్స్ వారు ఇలాంటి వెంచర్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి పేదవారికి అందుబాటులో ఉండే విధంగా గృహాలను నిర్మించి ఇవ్వడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు పట్టణీకరణపై మక్కువ పెరిగి సొంతింటి కల నేరవేరుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. వెంచర్ నిర్వాహకులు సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసి కస్టమర్లకు అందించి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, ఆమె ఫస్ట్ ఇంప్రెషన్ ఇన్ బెస్ట్ ఇంప్రెషన్ అని మొదటి వెంచర్‌ను పూర్తి చేసిన తర్వాత ఆటోమెటిక్‌గా ప్రతి ఒక్కరికి మీపై నమ్మకం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ఆహ్వానించినందుకు నిర్వాసితులకు ఆమె పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం,ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వెంచర్ నిర్వాహకులు పాల్గొన్నారు.







## పల్లెల్లో విస్తృతంగా సైకిల్ పై ఎమ్మెల్యే రసమయి పర్యటన

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి -ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్**

**మానకొండూర్, ప్రభాతవార్త:** మండలంలోని పలుపల్లెల్లో తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ తెల్లవారుజామున పల్లెల్లోకి చేరి కారు దిగి సైకిల్ ఎక్కి తొక్కుకుంటూ స్వయంగా వాడవాడలో పర్యటించారు. ఆదివారం మండలంలోని లింగాపూర్, వెల్ది, రంగపేట, పచ్చునూరు, ఊటూర్, వేగురుపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలలో వేకువజామును ఎమ్మెల్యే బాలకిషన్ విస్తృతంగా పర్యటించారు. ప్రజాసమస్యలను నేరుగాతెలుసుకుంటూ లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు రుద్రవరం లక్ష్మీసాయికుమార్, సంగీతఅభిలాష్, వసంతవీరయ్య, పావనిశ్రీనివాస్‌రెడ్డి, రొడ్డ పృథ్వీరాజ్, ఎంపీటీసీ రుద్రవరం పద్మాప్రభాకర్, ఉపసర్పంచ్‌లు రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, నెల్లి మురళి, యాదగిరి, గోపు ఈశ్వర్‌రెడ్డి, రజితభాస్కర్, వేణుగోపాల్, పార్నంది కిషన్, సంతోష్, నెల్లి శంకర్, రుద్రారం శ్రీనివాస్, మునిగల్ల ప్రవీణ్, పడాల సతీష్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, కొమురయ్య, ప్రవీణ్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

